జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి మంగళవారం 30 సెప్టెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పెట్టుబడులతో రండి

- ఎల్జీ కెమికల్స్ ప్రతినిధులతో ఏపీ మంత్రుల భేటీ
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను వివరించిన మంత్రులు
- నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
- సీఐఐ సదస్సుకు ఎల్జీ సంస్థకు ప్రత్యేక ఆహ్వానం



**అమరావతి**

దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి.. ఆ దేశానికి చెందిన ఎల్జీ కెమికల్స్ సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. సియోల్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భారత రాయబార కార్యాలయం అధికారులతోపాటు ఎల్జీ కెమికల్స్ ఛైర్మన్ షిన్, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. - మిగతా3లో

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరుకున్నా

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు
- అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను
- రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను
- దుర్గమ్మ దయతో కష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది
- ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి.



**విజయవాడ**

ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు - మిగతా3లో



## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

- నేడే లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం.
- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమం అమలు



## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం
- అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం
- ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు



## రాహుల్ ప్రాణాలకు ముప్పు

- అమిత్ షాకు కాంగ్రెస్ సంచలన లేఖ
- ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం
- ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుంది
- రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ప్రకటన చేశారు
- రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి

# ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు
- జైలు నుంచి విడుదలైన మిథున్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికాయి
- బెయిల్ పత్రాలు సెంట్రల్ జైలు అధికారిక ఈమెయిల్‌కు పంపించింది





## టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది

- విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చింది
- రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి
- ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపణ
- ఉదయమే జనం వచ్చినా.. కావాలనే విజయ్ ఆలస్యంగా: కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్

# త్వరలో టీడీపీ కమిటీలు



- టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ
- అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి?
- టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ
- ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం
- క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది.

**గుంటూరు**

టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు.. క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే - మిగతా3లో




## 'కన్సల్టెంట్‌గా పనిచేశా.. రూ.241 కోట్లు సంపాదించా

- జన్ సురాజ్ నిధులపై ప్రశాంత్ కిషోర్
- పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయి
- పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించా
- 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా
- రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా'

# స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు

### తిరుమలలో భారీగా భక్తులు

### భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు



**తిరుమల**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం స్వర్ణ రథం పై తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవదేవుడు విహరించారు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని - మిగతా3లో

# అనంతపురం కార్పొరేషన్లో వాటర్ పిట్టర్ పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

**గుంటూరు కార్పొరేషన్ లో మహిళా కార్మికురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన కార్పొరేటర్ పై చర్యలు చేపట్టాలి.**




**బద్వేల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** అనంతపురం, గుంటూరు నగరపాలక సంస్థలలో కార్మికుల పైన జరిగిన సంఘటనలను నిరసిస్తూ ఏ.పి మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగం, వాటర్ సెక్షన్ లో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న గౌరీ శంకర్ పైన లేనిపోని నిందలు మోపి అతని విధుల నుండి తొలగించాలని కుట్ర చేస్తున్న ఇంజనీరింగ్ అధికారుల తీరు సరైంది కాదని, గౌరీ శంకర్ కార్మికుల పక్షాన నిరంతరం గళం విప్పుతూ కార్మికుల సమస్యలను నిరంతరం నిరసనల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే అతను చేస్తున్న పెద్ద నేరంగా అధికారులు భావిస్తున్నారని, అధికారులు చేసిన తప్పులకు కార్మికుని బాధ్యున్ని చేసి, అక్రమ కేసు బనాయించడం సరైనది కాదని, కిందిస్థాయి ఉద్యోగి ఏవైనా పొరపాట్లు చేస్తే పై అధికారులు పరిపాలనాపరంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకుండా కార్మికులపై కక్ష పూర్విత ధోరణిలో పోలీసు కేసు నమోదు చేయించడం అనైతిక చర్యని అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని హితవు పలికారు. అలాగే సెప్టెంబర్ 25వ తేదీ నాడు గుంటూరు తూర్పు నియోజకవర్గం, గుంటూరు నగరపాలక సంస్థ 13వ డివిజన్లో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికురాలు దేవర పద్మపై సదరు డివిజన్ జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు దాడి చేయడమే కాకుండా అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడిన కార్పొరేటర్ ని పదవి నుండి బర్తరఫ్ చేసి, దళిత మహిళా కార్మికురాలిపై కులం పేరుతో దూషించినందుకు అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికురాలిపై దాడి చేసిన జనసేన కార్పొరేటర్ ను జనసేన పార్టీ నుంచి బహిష్కరించి పార్టీ సభ్యత్వం రద్దు చేయాలని పార్టీ వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరుతూ మహిళా కార్మికులపై ఇలాంటి ఘటనలను పునరావతం కాకుండా మున్సిపల్ పరిపాలన శాఖ ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని పై రెండు సంఘటనలపై నిజ నిర్ధారణ కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారించి బాధిత కార్మికులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని లేని పక్షంలో బాధిత కార్మికుల కు న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోనలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్,కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి,ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,కార్యదర్శి నేలటూరి పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు తేళ్ల రామూర్తి,దియ్యాల వాసు,గంటా ఓబులమ్మ,దియ్యాల మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ తో డ్యామేజ్.. చిరంజీవితో చంద్రబాబు భేటీ!



**హైదరాబాద్ :** ఇటీవల ఏపీలో జరిగిన రాజకీయ పరిణామాలతో పరిస్థితి మారింది. ముఖ్యంగా శాసనసభలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కలకలం రేగింది. ఈ ఎపిసోడ్ మొత్తాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. ఎప్పటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై సినీ పరిశ్రమకు ఉన్న అభిప్రాయాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. మరోవైపు కుల రాజకీయాన్ని తెరపైకి తెస్తోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ ఘటనపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వివాదానికి కారణమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్పందించారు. తన వ్యాఖ్యలతోనే అపార్థాలు చోటుచేసుకున్నాయని.. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును కోరారు. మరోవైపు చిరంజీవితో మాట్లాడేందుకు కొందరు ప్రముఖులు సైతం రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఏపీ సీఎం చంద్రబాబు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అవుతారని తెలుస్తోంది.సాధారణంగా నందమూరి బాలకృష్ణ అసెంబ్లీకి హాజరు కారు. చాలా అరుదుగా వస్తారు. అటువంటిది వచ్చి రాగానే ఈ అంశం పై మాట్లాడుతూ రచ్చ చేశారు. అయితే వాస్తవానికి నందమూరి బాలకృష్ణ స్పందనలో తప్పులేదు. కానీ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చి.. అప్పట్లో ఎవరూ గట్టిగా అడగలేదని అనేసరికి చిరంజీవి స్పందించాల్సి వచ్చింది. తన కోరిక మేరకు మాత్రమే అప్పట్లో టిక్కెట్ ధరల పెంపునకు వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాత్రమే చెప్పారు. అయితే అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అప్పట్లో చిరంజీవి విషయంలో జగన్మోహన్ రెడ్డి సోదర భావంతో మెలిగేవారని.. సినీ పరిశ్రమకు చాలా రకాల సహాయం చేశారని ప్రచారం చేయడం ప్రారంభించింది. అదే సమయంలో కూటమి పార్టీలో కీలక భాగస్వామిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి ఇరకాటంలో పడ్డారు. ఇటువంటి విషయాల్లో దూకుడుగా స్పందించే ఎమ్మెల్సీ నాగబాబు సైతం సైలెంట్ అయ్యారు. అయితే ఈ మొత్తం పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకే చంద్రబాబు రంగంలోకి దిగనున్నారు. నేరుగా మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టనున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా సార్లు చంద్రబాబును కలిశారు చిరంజీవి. వివిధ వేదికల వద్ద కలిసినప్పుడు ఈ ఇద్దరూ పరస్పరం గౌరవించుకున్నారు. చిరంజీవిని చంద్రబాబు ఎక్కువగా అభిమానించారు. అదే సమయంలో చిరంజీవి సైతం చంద్రబాబును చాలా గౌరవభావంతో చూసేవారు.

మరోవైపు తన సోదరుడు పవన్ కళ్యాణ్ కూటమిలో కీలక భాగస్వామి కావడంతో చిరంజీవి సైతం చాలా బాధ్యతగా మెలిగేవారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉన్నారు చిరంజీవి. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో నిత్యం మాట్లాడుతూ ఉండేవారు. పరిశ్రమలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునేవారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న తప్పిదాలు జరిగాయి. అయితే పరిశ్రమ కోణంలో నందమూరి బాలకృష్ణ మాట్లాడారు. కానీ ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కూటమికి డ్యామేజ్ చేస్తున్నాయి. అందుకే దిద్దుబాటు చర్యల్లో భాగంగా చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగుతారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవితో సమావేశంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

**కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలతో..**

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను సైతం ఇబ్బంది పెట్టిందని సభలో వ్యాఖ్యానించారు కామినేని శ్రీనివాస్. అప్పట్లో టిక్కెట్ ధర పెంపు అనేది మెగాస్టార్ చిరంజీవి గట్టిగానే అడిగితేనే జగన్ ఒప్పుకున్నట్లు కామినేని ప్రకటించారు. దానికి కౌంటర్ ఇచ్చారు నందమూరి బాలకృష్ణ. అప్పట్లో జరిగింది ఇది అంటూ చెప్పే క్రమంలో.. చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ స్పందించారనేది తప్పు అని.. అప్పట్లో ఎవరు గట్టిగా అడగలేదని.. పైగా చిరంజీవికి అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు బాలకృష్ణ. అయితే తన పేరు ప్రస్తావనకు తీసుకురావడంతో చిరంజీవి విదేశాల నుంచి స్పందించారు. నాడు ఏం జరిగింది అనే దానిపై ప్రకటనలో పేర్కొన్నారు. అప్పట్లో సినీ ప్రముఖుల విన్నపం మేరకు మాత్రమే తాను జగన్మోహన్ రెడ్డిని అందరినీ తీసుకెళ్లి కలిశానని.. దాని ఫలితమే వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి లాంటి సినిమాలకు టిక్కెట్ల ధర పెంపు అనుమతి అంటూ చెబుతూ ముగించారు.అప్పటినుంచి వివాదం చినికి చినికి గాలి వానలా మారి.. చిరంజీవికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలన్న స్థితికి చేరుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అప్పట్లో సినీ పరిశ్రమకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకొచ్చారని.. ఆ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఇదంతా టీడీపీ కూటమి పని అని తేల్చి చెప్పే ప్రయత్నం చేసింది. చిరంజీవిని టార్గెట్ చేసుకున్న బాలకృష్ణ క్షమాపణ చెప్పాల్సిందేనని చెప్పింది. చిరంజీవి పట్ల జగన్మోహన్ రెడ్డి తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారని గుర్తుచేసింది. తద్వారా కూటమిలో విచ్ఛిన్నం తేవాలని చూసింది. సామాజిక రంగు కూడా దీనికి పులుముకుంది. దీంతో సీఎం చంద్రబాబు సైతం అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. అయితే ఇంతటి వివాదానికి కారణమైన కామినేని శ్రీనివాస్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు.. అపార్థాలకు కారణమైన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేయడం విశేషం. దీంతో ఈ వివాదానికి కొంతవరకు ఎండ్ కార్డు పడినట్టే.

## గీత దాటేస్తున్న తెలుగు తమ్ముళ్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగో సారి బాధ్యతలను చేపట్టారు. అయితే గత మూడు దఫాలుగా ఇలాంటి పరిస్థితిని ఆయన ఎదుర్కొనలేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు చేయి దాటి పోయే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు గాడి తప్పుతున్నారు. కూటమిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ తాను వస్తుంటే వాటిని చెడగొట్టేందుకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారు. పార్టీ లైన్ తో పాటు నాయకత్వంపై కొంచెం కూడా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. 1999 లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా దగ్గర నుంచి చూసిన వారికి ఇది అర్థమవుతుంది. నాడు మంత్రులు మీడియా సమావేశం పెట్టి మాట్లాడాలన్నా నాటి సీపీఆర్వో విజయ్ కుమార్ ను అడిగి పర్మిషన్ తీసుకోవాలి. అంటే చంద్రబాబు అనుమతితోనే మీడియా సమావేశాలు, అందులో మాట్లాడాల్సిన అంశాలను ప్రస్తావించేవారు. కానీ ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువగా టీడీపీలో కనిపిస్తుంది... కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎవరికి వారే యమునా తీరే. ఒకరు ఇద్దరు కాదు.. అనేక మంది ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల కూటమిలోని మిత్రపక్షాల మధ్య వైరం నెలకొనేలా సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారు. కావాలనే చేస్తున్నారా? లేక అవగాహన లోపంతో చేస్తున్నారా? అంటే వాళ్లేమీ కొత్త వారు కాదు. సీనియర్ నేతలు. అన్నీ విషయాలు తెలుసు. వారిలో పార్టీ నాయకత్వంపై ఉన్న అసంతృప్తిని ఇలా తీర్చుకుంటున్నారని అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ప్రతిపక్షం లేకపోయినంత మాత్రాన అంత స్వేచ్ఛగా వ్యవహరించాలా? అని చంద్రబాబు మండిపడుతున్నట్లు తెలిసింది.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వెల్దుర్తి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బోయ వాల్మీకి నేతలు**

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 29** వెల్దుర్తి మండలం వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్దారించాలని వెల్దుర్తి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బోయ వాల్మీకి నేతలు బోయ వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ జాబితాలో బోయ వాల్మీకి సమితి బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి వాల్మీకి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు వాల్మీకి గోపీనాథ్ నాయుడు డిమాండ్ చేశారు వాల్మీకి నేతలు నాయకులు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వాల్మీకి నేత గోపీనాథ్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి ఐదు జిల్లాల్లో బోయ వాల్మీకులు ఎస్టీలుగా మిగిలిన ఎనిమిది జిల్లాలలో బీసీలుగా కొనసాగుతున్నారు ప్రాంతీయ అసమానతలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ రిజర్వేషన్ లో చేర్చాలని 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ఆ హామీ అమలు కాలేదు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు బోయ వాల్మీకుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మౌనంగా కూర్చోకూడదు కూర్చోవడం అన్యాయమని ఆయన వ్యాఖ్యానించారు ప్రభుత్వం పట్టించుకోకుంటే రాబోయే స్థానిక ఎన్నికలలో బోయ వాల్మీకులు తమ శక్తిని చూపిస్తారు అని హెచ్చరించారు ఎస్టీ రిజర్వేషన్లు చేర్చకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గోపీనాథ్ నాయుడు పూల రాముడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు

-మొదటిపేజీ తరువాయి

తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం. స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరుకున్నా

-మొదటిపేజీ తరువాయి

వేదాశీర్వచనమిచ్చి..తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు.

## పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి

ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను మంత్రులు వివరించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా.. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎల్జీ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం ఎల్ఎస్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రులు, అధికారులు భేటీ అయ్యారు. దక్షిణ కొరియాలో ఎలక్ట్రానిక్స్, కేబుల్స్ తయారీ రంగంలో ఈ గ్రూప్ అతిపెద్ద కంపెనీగా ఉంది.

## ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల

**రాజమండ్రి:** వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. మద్యం అక్రమ కేసులో మిథున్‌రెడ్డికి ఏసీబీ కోర్టు సోమవారం (సెప్టెంబర్29న) షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో సోమవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన మిథున్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికాయి అంతకుముందు మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలపై ఉత్కంఠ నెలకొంది. మద్యం అక్రమ కేసులో మిథున్‌రెడ్డికి ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పత్రాలు సెంట్రల్ జైలు అధికారిక ఈమెయిల్‌కు పంపించింది. అయితే ఎంపీ మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలకు సంబంధించిన పత్రాలు రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారిక మెయిల్‌కు వెళ్లినా.. మెయిల్‌కు పత్రాలు రాలేదని జైలు అధికారులు తెలిపారు. దీంతో ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ వచ్చినా ఎందుకు విడుదల చేయడం లేదంటూ జైలు అధికారులతో న్యాయవాదులు మాట్లాడారు. మిథున్‌రెడ్డి విడుదలలో జాప్యంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జైలు అధికారులు ఎంపీ మిథున్‌రెడ్డిని జైలు నుంచి విడుదల చేశారు. విడుదల అనంతరం మిథున్‌రెడ్డికి పార్టీ నేతలు,శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

## త్వరలో టీడీపీ కమిటీలు

-మొదటిపేజీ తరువాయి

కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విధంగా నేతలకు సూచనలు ఇస్తున్నారు.. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలకు చెబుతున్నారు. జిల్లా కమిటీ అయినా రాష్ట్ర కమిటీ అయినా ఇదే రకమైన సూచనలతో ఏర్పాటు జరగనుంది.. త్వరలోనే అన్ని కమిటీలు పూర్తి చెయ్యాలనే ఆలోచనలో టీడీపీ అధిష్టానం ఉందంట.

## టమాటా రైతుల కన్నీరు

**కర్నూలు :** దసరాసమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు.ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది.


# కోటి ఆశలతో కొత్త కలెక్టర్ వద్దకు

**సెప్టెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిజిఆర్ఎస్‌లో ప్రత్యేక సౌకర్యాల పట్ల ప్రజల సంతృప్తి పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయకుమార్, జడ్పి సిఇవో మోహన్‌రావు, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు. పిజిఆర్ఎస్‌లో అర్జీదారులకు ప్రత్యేక సౌకర్యాలు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నారు. అర్జీదారులు ఎక్కువగా వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా కూర్చునేందుకు వీలుగా క్లాత్ పందిళ్లను ఈ సోమవారం నుంచి ఏర్పాటుచేశారు. అర్జీదారులు కూర్చునేందుకు వీలుగా సరిపడ కుర్చీలను ఏర్పాటుచేశారు. గతంలోనే అర్జీదారులకు తాగునీరు, భోజనం వసతి సౌకర్యాలు కల్పిస్తుండగా తాజాగా టెంట్లు కూడా ఏర్పాటుచేయడం పట్ల అర్జీదారులు పిజిఆర్ఎస్



సౌకర్యాల పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆఫీసు ఫైళ్లను నిర్దిష్ట ఫార్మట్‌లో పంపండి : కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఈ-ఆఫీసులో పంపుచున్న వివిధ ఫైళ్లను నిర్దిష్ట ఫార్మట్‌లో పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్రమసంఖ్యను కేటాయించి, ఆ నెంబరు మళ్లీ పునరావృతం కాకుండా ఫైళ్లను పంపాలని సూచించారు. సూపర్ జిఎస్‌టి ... సూపర్ సేవింగ్స్ పోస్టర్లు ఆవిష్కరణ కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 ఫలాలు ప్రజలందరికీ అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. సూపర్ జిఎస్‌టి... సూపర్ సేవింగ్స్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టీ తగ్గింపు వలన 90శాతం వస్తువులు ధరలు తగ్గి ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. జిఎస్టీ 2.0 వలన తగ్గిన ధరల వివరాలను ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిఎస్టీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...





కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 29** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదులు జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 79 ఫిర్యాదులు వచ్చయు 1) ఎయిడెడ్ స్కూల్ లో టీచర్ , క్లర్క్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కర్నూలు కు చెందిన మాధవప్ప రూ. 14.50 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, ఎల్. వెంకయ్య నగర్ కు చెందిన కె. దొరస్వామి ఫిర్యాదు చేశారు. 2)నేను బి. టెక్ చేశాను. ఒక ఫేక్ కాల్ వచ్చింది. ఫైథాన్ డెవలర్ గా ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని, ఇంటర్వ్యూ అని , బయోడేటా ఫ్రోఫైల్ ఎంపిక చేశామని, వివరాలు అడిగి తీసుకున్నారు. ఆక్సిస్ బ్యాంక్ ఖాతా ఒ పెన్ చేయించి, ఫీజు ల పేరుతో రూ. 12,500 కట్టించుకుని సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు, మద్దూర్ సుబ్బారెడ్డి నగర్ కు చెందిన సోహేల్ ఫిర్యాదు చేశారు.3) నా సంతకాలతో రూ. 20 లక్షలకు నకిలీ ప్రాంసరినోట్లు సృష్టించి కుట్ర పూరితంగా మోసం చేస్తున్న నన్నూరు లో పని చేస్తున్న ఆదినారాయణ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ కు చెందిన జి. రామేశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. 4) మా అమ్మ నాగమణి (38) ఒక వారం రోజుల నుండి కనపడుట లేదని ఆచూకి తెలిపి న్యాయం చేయాలని , బుధవార పేటకు చెందిన ఒక ఆటో డ్రైవర్ పై అనుమానం ఉందని న్యాయం చేయాలని కర్నూలు బుధవార పేటకు చెందిన కుమారుడు గణేష్, కూమార్తె రాణి ఫిర్యాదు చేశారు. 5)పొలంలో కంది, సజ్జ పంటను వేసుకున్నాము. చేతికి వచ్చిన పంటను కోత కోసే లోపు బాజిగిరితో కలిసి కొందర వ్యక్తులు దౌర్జన్యంగా మా పంటను కోసుకుని వెళ్ళారని నష్టం పరిహారం ఇప్పించాలని గోనెగండ్ల మండలం, పెద్దనాటూరు గ్రామానికి చెందిన దస్తరిగి ఫిర్యాదు చేశారు. 6)నాకు ముగ్గురు కుమారులు , నా రెండవ కుమారుడు టి. కుమార్ ఆస్తి గురించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, రాఘవేంద్ర నగర్ కు చెందిన సుబద్రమ్మ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా సిఐ లు పాల్గొన్నారు.

# ఘనంగా యంగ్ స్టార్ యూత్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు








- 50 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రజలకు క్లబ్ సేవలు
- ఎన్నో సేవా కార్యక్రమాలు ,మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు
- వివిధ విభాగాల్లో గెలిచిన వారికి స్వర్ణ ,వెండి ,రజిత పతకాలు ప్రధానం

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో 1976 లో స్థాపించబడిన యంగ్ స్టార్ యూత్ క్లబ్ అంచెలంచెలుగా ఎదుగుతూ తన విశిష్టతను చాటుకుంది. క్లబ్ స్థాపించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత ఆచంటి విజయ్ కుమార్ ,పైడి రాంబాబు , అనకాపల్లి అక్కలనాయుడు , కాళ్లకూరి శాంతా రామ్ ,ప్రస్తుత క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్ స్థాపన తో ప్రారంభమైన ఈ క్లబ్ దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తమ క్లబ్ తరపున బాధితులకు సేవలను అందజేశారు. వీటితో పాటు ప్రతీ ఏటా ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం , బాలల దినోత్సవం నాడు పలు రకాల పోటీలు నిర్వహిస్తుంటారు. క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్రశేఖర్ తన సొంత నిధులతో ప్రతీ ఏటా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతిలో ప్రథమ , ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. క్లబ్ తన సేవలను మరింత విస్తృతం చేస్తూ స్వర్ణోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో జాతీయ పతాకాన్ని దండా సూరిబాబు ,యూత్ క్లబ్ పతాకాన్ని గౌరవ అధ్యక్షులు బాషా ఆనంద్ మోహన్ ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ అసోషీయేషన్ చైర్మెన్ కె సూర్యనారాయణ ఈ పోటీలను ప్రారంభించారు. యూత్ క్లబ్ సభ్యులు కోరుకొండ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.రాష్ట్ర అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె శ్రీనివాస్ రావు ,శ్రీకాకుళం జిల్లా అఠషియేషన్ కార్యదర్శి అప్పన్న కోచ్ రిఫరల్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతలకు చెందిన మహిళలు ,పురుషులు ఈ పోటీలలో పాల్గొన్నారు. 6 కేటగిరీలో నిర్వహించిన ఈ పోటీలలో స్వర్ణ , వెండి , రజత పతకాలను పలువురి సాధించారు. అదేవిధంగా టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు బాషా ఆనంద్ మోహన్, అధ్యక్షులు గుడ్ల చంద్ర , దండా సూరిబాబు , క్లబ్ ప్రధాన కార్యదర్శి మన్యాన వెంకట రావు , సాహితీ కార్యదర్శి గిడిజాల భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం


**మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ఎమ్మెల్యే సత్యప్రభ.**





**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్య వంతమైన మహిళ-శక్తి వంతమైన కుటుంబం) కార్యక్రమం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చెప్పారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ యశస్వి కొండంపూడి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలను వివరించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారులు యశస్వి, మాలకొండయ్య, ఎస్ సింహాద్రిలు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికార మాస ఉత్సవాలు సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలలో రక్తపోటు మధుమేహం,క్యాన్సర్ టి.బి వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని,గర్భిణీ స్త్రీ లు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో, ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని డాక్టర్ యశస్వి చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, మేడిశెట్టి బాబి, ఎస్ సత్తిరాజు, ఏ వెంకట్రావు, రెడ్డి అమర్నాథ్, రీసు సత్తిబాబు, లొండ లోవరాజు, దేప రమణ, ఇళ్ల అప్పారావు, మంతెన శ్రీను, వనపర్తి నాగేశ్వరావు, కు0డల అప్పారావు, తలంపటి బుజ్జి, హెల్త్ సూపర్వైజర్ రామిశెట్టి రాంబాబు, హెల్త్ అసిస్టెంట్ జువ్వల రాజా, అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విజయ జ్యోతి ఫిర్యాదుకు స్పందించిన జాయింట్ కలెక్టర్

**జాయింట్ కలెక్టర్ జోక్యంతో పనులు ప్రారంభించిన ఆర్ అండ్ బి అధికారులు**







DISTRICT CONGRESS COMMITTEE
Smt. N.D. VIJAYA JYOTHI
President

**బద్వేల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి ఫిర్యాదు మేరకు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ వెంటనే స్పందించి ఓబులాపురం నుండి వరికుంట్ల రోడ్డు మరమ్మత్తు పనులు సోమవారం ప్రారంభించారు వివరాల్లోకి వెళితే ఈనెల 24-9-2025వ తేదీన కాశి నాయన మండలం నరసాపురం లో ఓటు చోరీ కార్యక్రమానికి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి హాజరయ్యారు ఆ సందర్భంగా కొంతమంది పత్రికా విలేకరులు బాబు హుస్సేన్, పుల్లూరు భాష, సాల్మన్, బాలయ్య, కమల్, భాస్కర్, శ్రీకాంత్ మరి కొంత మంది ప్రజలు విజయ జ్యోతి గారి కి ఓబులాపురం టు వరికుంట్ల రోడ్డు అధ్వానంగా ఉందని ఆమె దృష్టికి తెచ్చారు ఆమె వెంటనే స్పందించి కలెక్టర్ గారికి లెటర్ రూపంలో అందజేశారు దానిపై ఈరోజు అనగా సోమవారం కడపలోని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు ఫిర్యాదు చేయగా ఆమె వెంటనే స్పందించి పనులు మొదలు పెట్టేలా చేశారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి విజయ జ్యోతి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నగరవణాన్ని సుందరీకరణ చేస్తాం

**- టిడిపి ఇన్చార్జ్ రితీశ్ రెడ్డి**



**బద్వేల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల పరిధిలోని సెంచరీ ప్యానెల్ లిమిటెడ్ కంపెనీ వద్ద ఉన్న నగరవణాన్ని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రితీశ్ రెడ్డి, డీఎఫ్ఓ వినిత్ కుమార్, ఆర్డీవో చంద్ర మోహన్ లతో కలసి నగరవనం పెండింగ్ పనులను పరిశీలించారు.. నగరవణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే ప్రణాళికలను అధికారులు రితీశ్ రెడ్డికి వివరించారు. అతి త్వరలో అత్యంత వైభవంగా ఈ నగరవణాన్ని తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.. వారితోపాటు తాసిల్దార్, అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి


**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష**

**దుర్గామాత మండపం వద్ద అన్నదానం**









**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 29** కర్నూలు ప్రజలందరిపై జగన్మాత దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష ఆకాంక్షించారు బళ్లారి చౌరస్తా సమీపంలోని చల్ల వారి వీధిలో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి దీవెనలతో ప్రజలు దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు శ్రీహర్ష తెలిపారు. కార్యక్రమంలో హరినాథ్ గౌడ్, సిహెచ్ .శ్రీనివాసులు, నరేష్ రావు,లోకేష్,ప్రసన్న,రవి తదితరులు పాల్గొన్నారు.

# చీకటి బారిన చిన్నపిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతున్న నెల్లూరు నగర మున్సిపల్ కమిషనర్ వై.నందన్






**సెప్టెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 20వ వార్డుల్లో పర్యటిస్తూ ఉండగా బిక్షాటన చేస్తున్న ధనుష్ అనే బాలుడిని చూసి బడికి పంపేలా చర్యలు తీసుకున్న కమిషనర్. గతం లో నెల్లూరు బస్టాండ్ ప్రాంతం లో ఇద్దరు పిల్లలు బిక్షాటన చేస్తుండగా గుర్తించి వారి తల్లి తండ్రులుకు కౌన్సిలింగ్ ఇచ్చి పూర్తి ఉచితంగా కార్పోరేట్ విద్య తో పాటు ఆహారం అందిస్తున్న స్కూల్ లో చేర్పించి మంత్రి నారాయణ సహకారంతో ఇద్దరు పిల్లల తల రాతలు మార్చేసిన నందన్.బిక్షాటన చేస్తున్న బాలుడిని గుర్తించి ఆ బాలుడిని బడికి పంపేలా చర్యలు తీసుకున్న నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై.నందన్ కి కృత్ఞతలు తెలుపుతున్న నగర వాసులు. ఈ సందర్భంగా కమిషనర్ వై నందన్ మాట్లాడుతూ వార్డు పర్యటనలో భాగంగా నెల్లూరు నగరంలోని 20వ వార్డులో పర్యటిస్తున్న సందర్భంగా రహదారి సమీపంలో భిక్షాటన చేస్తున్న 20వ వార్డు ఎర్రకోనేటి మిట్టకు చెందిన ధనుష్ అనే 10 ఏళ్ల బాలుడిని గుర్తించినట్టు, బాలుడి వివరాలు సేకరించగా వీధుల్లో తిరుగుతూ భిక్షాటన చేస్తున్నట్టు బాలుడు ధనుష్ చెప్పడంతో అక్కడే ఉన్న 20వ వార్డు కార్పొరేటర్ మహేష్ సహకారంతో బాలుడిని బడికి పంపే విధంగా చర్యలు చేపట్టాలని వార్డు సచివాలయం సిబ్బందికి సూచనలు చేశానని, గతంలో ఇదే విధంగా నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఇద్దరు బిక్షాటన చేస్తున్న పిల్లలను గమనించి వారి తల్లిదండ్రుల వివరాలు సేకరించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆ పిల్లలను కార్పొరేట్ సౌకర్యాలు ఉన్న విఆర్ మున్సిపల్ హైస్కూల్లో చేర్చడం ద్వారా పిల్లల జీవితాలు మారాయని మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరు నగరంలో 14 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ చదువుకునేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ వై. నందన్ తెలియజేశారు.

# ప్రజలకుఅండగా ప్రజల్లో మనిషిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి





మంత్రిని కలిసేందుకు అత్యధిక సంఖ్యలో వచ్చిన అధికారులు కార్యకర్తలు మరియు ప్రజలు.

**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణంలోనే మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. మంత్రిని కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు క్యాంప్ కార్యాలయానికి హాజరై తమ సమస్యలను విన్నవించారు.ప్రతి ఒక్కరి సమస్యను ఓపికతో విన్న మంత్రి గారు, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో విశ్వాసం కలిగేలా, సానుకూల రాజకీయానికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమం నిలిచింది.ఈ సందర్భంగా కొంతమంది మంత్రి గారిని దృశ్యాలవ, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.

# అక్రమ అరెస్టులతో తెలుగుదేశం గల్లంతు”


**– సోమిరెడ్డి అవినీతిపై ప్రమాణానికి సిద్ధమా! ? ఛాలెంజ్ విసిరిన కాకాణి**



**సెప్టెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలంలో మనుబోలు, పిడూరుపాళెం, బద్దెవోలు గ్రామాలతో పాటు, పొదలకూరు మండలం, ప్రభగిరిపట్నం గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. గ్రామాలలో కాకాణికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు. మా అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ అడ్రస్సు గల్లంతు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 సీట్లతో పాటు, కందుకూరుతో సహా 11 స్థానాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురు కానున్న ఘోర పరాజయం. – గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు చేసే తప్పులను ఎత్తి చూపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా, కృషి చేస్తున్నాం.

– చంద్రబాబు ప్రజలకు ఎన్నో హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అరకొరగా కొన్ని హామీలను అమలు చేస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నాడు. – విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ మొట్టికాయలు వేయడంతో దిగివచ్చిన చంద్రబాబు, విద్యుత్ ఛార్జీలపై తాను తగ్గించినట్లు మాట్లాడటం హాస్యాస్పదం. – ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలు విద్యుత్ ఛార్జీలు పెంచనని తగ్గిస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది కాలంలో 19 వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారం మోపడంతో పాటు, 923 కోట్ల రూపాయలు అధికంగా, అక్రమంగా ప్రజల నుండి వసూలు చేశాడు. – చంద్రబాబు సంస్కరణలు చేపట్టడం మొదలెట్టాడని, దానివాలననే కరెంటు చార్జీలు తగ్గాయని తన అనుకూల మీడియాలో కథనాలు రాయించుకుంటూ, దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నాడు. – చంద్రబాబుకి పెరుక్కోవడం తప్ప, ప్రజలకు ఇచ్చే మనసు రాదు. – జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో ప్రజలకు మేలు జరిగింది. – ఇళ్ల నిర్మాణం పై అసెంబ్లీలో మాట్లాడుతున్న సోమిరెడ్డికి సవాలు విసురుతున్నా.. – ఇళ్ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ల వద్ద లంచాల కోసం సోమిరెడ్డి బెదిరించలేదని ప్రమాణం చేయాలి. – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా ఇళ్ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించింది. – కాంట్రాక్టర్లు సోమిరెడ్డికి అడిగిన 10 కోట్లు ఇవ్వలేదని అసెంబ్లీలో, మీడియా సమావేశాల్లో సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. – అధికార పార్టీలో ఉన్న సోమిరెడ్డికి దమ్ముంటే, నెల్లూరు జిల్లాతో సహా రాష్ట్రంలోని ఇళ్ల నిర్మాణాలపై సిబిఐ విచారణ వేయించాలి. – ఎక్కడ అవినీతి జరిగిందో నిగ్గు తేల్చాలి తప్ప, బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడటం, సోమిరెడ్డికి చిన్నతనంగా కూడా అనిపించడం లేదు. – సోమిరెడ్డి సర్వేపల్లి లో ఇసుక, గ్రావెల్, మట్టి, బూడిద అమ్ముకుంటూ, లేఔట్ల యజమానులను బెదిరించి, సొమ్ము చేసుకుంటున్నాడు – రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే, సోమిరెడ్డి అసెంబ్లీలో మొక్కుబడిగా మాట్లాడి చేతులు దులుపుకున్నాడు. – రైతులు తాను పండించిన ధాన్యాన్ని పుట్టి(850 కేజీలు) రూ??19,720/-లు గిట్టుబాటు ధర ఉంటే, 12,500/-రూపాయలకు తెగ నమ్ముకుంటూ, నష్టపోతున్నారు. – రైతులు ఎకరానికి 25 నుండి 30 వేల రూపాయల వరకు నష్టపోతున్నారు. – సోమిరెడ్డికి తన కలెక్షన్లలో ఉన్న ఆసక్తి ప్రజల సమస్యలపై లేదు. – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది. – జగన్మోహన్ రెడ్డి గారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ ను మొదలు పెట్టారు. – కూటమినేతలు చేస్తున్న పాపాలు ఒక్కొక్కటి పండే పరిస్థితి ఏర్పడింది. – కూటమినేతల మాటలు విని విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న అధికారులు, పోలీసులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. – అధికారులు చేసే పాపాలు రేపు మీ పాలిట శాపాలుగా వెంటాడుతాయి, మీ పరిస్థితి దయనీయంగా తయారవుతుందని గ్రహించాలి. – అధికారులు, మీ చేత తప్పులు చేయించిన నేతలకే రేపటి రోజు దిక్కు – దివానం ఉండదన్న విషయాన్ని గ్రహించాలి. – మీ కుటుంబాలు బోరు బోరుమన్న కనికరించేవారు ఉండరు. – ప్రజలకు చేతనైతే మేలు చేయండి లేకపోతే చేతులు ముడుచుకొని కూర్చోండి తప్ప, అన్యాయాలకు పాల్పడడాన్ని స్వస్తి పలకండి. – అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. – జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజల్లో వెలకట్టలేని ప్రేమాభిమానాలు ఉన్నాయి. – రాష్ట్రంలోని 175 స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి, జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి మరలా ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. – అధికారంలో ఉన్నా, లేకున్నా, ప్రజల సమస్యల కోసం పోరాటం చేస్తాం. – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాలా అండగా నిలుస్తాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని, విశ్రాంత ఉపాధ్యాయుడు బాలిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయడంతో పాటు, గాయపడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపిరెడ్డిని పరామర్శించి, ఇటీవల మృతి చెందిన చల్లా రమణయ్య కుటుంబసభ్యులను ఓదార్చి, ప్రభగిరిపట్నం మాజీ సర్పంచ్ పిల్లిపోగు పెంచలయ్య పార్థీవదేహానికి నివాళులర్పించిన కాకాణి.

## దసరా శరన్నవరాత్రుల మహోత్సవం సందర్భంగా పుష్పగిరి శ్రీ కామాక్షి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలలో పాల్గొన్న మండిపల్లి హరితమ్మ



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం పుష్పగిరి పట్టణంలో వెలిసినటువంటి శ్రీ కామాక్షి అమ్మవారికి శరన్నవరాత్రుల లో భాగంగా దసరా నవరాత్రులు ఏడవరోజు సందర్భంగా సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి పట్టువస్త్రాలు, వడిబియ్యం,సారే సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరితమ్మ గారు మరియు సోదరీమణులు శ్రీలతమ్మ శ్రీవిద్యమ్మగారు.

## రాయచోటి ఇండస్ట్రియల్ ఏరియాను ఏపీఐఐసీ డైరెక్టర్ కొండ భాస్కర్ రెడ్డితో కలసి పరిశీలించిన రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణం లోని చిత్తూర్ రోడ్డు నందుగల ఇండస్ట్రియల్ ఏరియాలో వారి ఆహ్వానం మేరకు ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి తో కలిసి అక్కడున్న కంపెనీ యజమానులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెన్యూన్ సెల్ పాయింట్ షోరూం ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణంలోనే రవి హాల్ దగ్గర చిత్తూరు మున్నా నూతనంగా ఏర్పాటు చేసుకున్న జెన్యూన్ మొబైల్ షోరూమ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి షోరూమ్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి మైనార్టీ కార్యకర్తలను పరామర్శించిన మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** చిన్నమండెం కస్పా నందు మైనార్టీ టిడిపి కార్యకర్తలు మహమ్మద్ ఖాన్ మరియు కాసింఖాన్ లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇవాళ వారి ఇంటి దగ్గరకి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

## ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటా మురళి రాజు





**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఎంఎంఆర్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటారని ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. సోమవారం మండలంలో పోతులూరు గ్రామానికి చెందిన ముప్పిడి చిన్న ఏసుబాబు ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ పెద్దలు కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారికి ట్రస్ట్ తరఫున రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మురళి రాజు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాల్లో వ్యక్తిని కోల్పోయిన కుటుంబ పెద్దన కోల్పోయిన వారికి తీవ్ర నష్టం జరగడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతారని అటువంటి కుటుంబాలకు తమ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు,చెక్కపల్లి నాగేశ్వరరావు, ఎలుగుబంటి బాబ్జి, చెక్కపల్లి బుజ్జిబాబు, మాజీ ఉప సర్పంచ్ పంచాది చంటిబాబు, చెక్కపల్లి బాబ్జి, మాజీ ఎంపీటీసీ రేఖ కృష్ణార్జున, రేఖ రాంబాబు, కోలా అప్పారావు, బొండి బాబ్జి, మాది నాగేశ్వరరావు, మాది సత్తిబాబు, శ్రీపతి నాగేశ్వరరావు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# బాబు గారి పాలనపై కోర్టు మొట్టికాయలు





**సంపద సృష్టి అని చెప్పి విద్యుత్ ఛార్జీల బాదుడు**
**అదనంగా వసూలు చేసిన లక్ష కోట్ల రూపాయలు ప్రజలకు అందించాలి**
**వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సంపద సృష్టి అని చెప్పి బాబుగారు బాదుడే బాదుడు..టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడమే ఆలస్యం..తొలి ఏడాదిలో నే ఏకంగా 15,485.36 కోట్ల చార్జీల భారా న్ని వేసి బాదుడు కు శ్రీకారం చుట్టింది. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.ఈ ఆర్ సి నిర్ణయం కూటమి సర్కారుకు చెంపపెట్టు.వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సిన కుటుంబ ప్రభుత్వానికి కోర్టు మొటికాయ డబ్బులను మీరు ఉదారంగా ఇస్తున్నట్లు ప్రచారమా. చార్జీలను ఇంకా తగ్గిస్తామని నమ్మబలికి ఏడాదిలో నే రూ.19 వేల కోట్ల బాదుడు.ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్( ఈ ఆర్ సి) తలంటితే సిగ్గుపడాల్సింది పోయి ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నట్లు ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడం చంద్రబాబు సర్కారు దివాళా కోరుతనానికి నిదర్శనం.ఈ ఆర్ సి ఆదేశాలతో వినియోగదారులకు తిరిగి చెల్లించాల్సిన ఆరు 923.5 కోట్లను తాను ఎంతో ఉదారంగా ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గు లేదా. బాబు గారు. అనుమతి లేకుండా విద్యుత్ ఛార్జీల భారం మోపిన చంద్రబాబు ప్రభుత్వానికి ఈ ఆర్ సి నిర్ణయం చెంప పెట్టు.విద్యుత్ సర్దుబాటు చార్జీలు ట్రూ డౌన్ చేయాలి.మొత్తం విద్యుత్ సర్దుబాటు చార్జీలు ట్రూ డౌన్ చేయాలి.విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ తుది నిర్ణయం ప్రకారం రూ 923 55 కోట్లు రూపాయలు మాత్రమే కాకుండా 2024- 25 కాలానికి అక్రమంగా వసూలు చేసిన మొత్తం ట్రూ అప్ చార్జీలు రూ 20 758 కోట్లను. వినియోగదారులకు వాపస్( ట్రూ డౌన్) చేయాలి. పారిశ్రామిక ప్రగతిపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు. ప్రజాస్వామ్యం అపహాస్యం. అసెంబ్లీలో కుల రాజకీయమా. ప్రజా సంపదను దోచి పెడుతున్నరూ ప్రభుత్వం. మండలిలో ప్రజా గొంతుకగా వైసిపి.చతికల పడిన మార్కెట్ కమిటీలు .ప్రభుత్వ భూమిపై కూటమినేతల కన్ను.మార్పు అనివార్యం. .కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె ను ఎక్కించడం ఖాయం. అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజీవయ్య. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాంబశివ. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్. పీలేరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నీళ్ల భాస్కర్. వైయస్సార్ సిపి నాయకులు. నారాయణ. ప్రసాద్. గంగరాజు. రాజా నాయక్. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు..

# దేవీ నవరాత్రుల్లో ఎమ్మెల్యే వసంత





**జి.కొండూరు:(సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సోమవారం విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు.గొల్లపూడిలోని సిద్ధార్థ నగర్ కోయపేటలో మూడేళ్లుగా ఇక్కడ ప్రతి ఏడాది దసరా సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేస్తున్నారు.ఈ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు ఘనంగా స్వాగతం పలికారు. భక్తులతో పాటు భవానీ దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి:






ప్రజా సంఘాల డిమాండ్

**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 29)**: ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలన్నిటికీ నష్టపరిహారం ఇవ్వాలనీ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా కారకు నిర్వహించిన సి.పి.ఐ, ఏఐకేఎస్. జిల్లాలో అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఖరీఫ్ సీజన్ లో వేసిన అన్ని రకాల పంటలకు నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,ఏపీ రైతుసంఘం జిల్లా కోశాధికారి కెసి.జబ్బర్ తెలిపారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ మీదుగా పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టి అనంతరం వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నానీ ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కే.సి. జబ్బర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు రావడంతో రైతులు జిల్లాలో విస్తారంగా వివిధ రకాల పంటలను లక్షలాది ఎకరాల్లో సాగు చేశారని, పంటలు ఆశాజనకముగా ఉన్న సమయంలో 2 నెలల నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున పూర్తిగా ఈ ఖరీఫ్ లో వేసినటువంటి అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయి, ముఖ్యంగా ఉల్లి,మిరప,పత్తి, వేరుశనగ, మొక్కజొన్న,సద్ద, కంది, ఆముదం, తదితర పంటలన్నియు ఎడతెరిపిలేని వర్షాల వల్ల పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోవడం జరిగిందనీ వారు తెలిపారు.గత నాలుగైదు సంవత్సరాల నుండి జిల్లాలో అతివృష్టి,అనావృష్టితో పంటలు పండక, పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరమైనా సరైన పంటలు వచ్చి అప్పులు తీరుతాయని ఆశతో వేలకు వేలు అధిక వడ్డీలకు తెచ్చి సరైన పంటలు వచ్చి అప్పులు తీరుతాయని ఆశించిన తరుణంలోఅతివృష్టితో చేతికొచ్చిన పంటలన్నీ కళ్ళ ఎదుట నాశనమై రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని, జిల్లా స్థాయి రెవిన్యూ, వ్యవసాయ అధికారులు పరిశీలించిన పాపాన పోలేదు. తక్షణమే జిల్లా ప్రజా ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు ఉల్లి టమోటా, మిరప పత్తి పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు, మిగతా పంటలకు 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని,అదేవిధంగా బ్యాంకుల్లో రైతులు తీసుకున్నటువంటి అన్ని రకాల రైతు రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ కు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, సిపిఐ గోనెగండ్ల శ్రీ రాములు, మాలిక్, బీజీ విరుపాక్షి, విజయేంద్ర, ఖజా,బీపీ వెంకటేష్, ఇస్మాయిల్, మల్లికార్జున గౌడ్, నరసింహులు,రఫీక్, షరీఫ్, హనుమంతు, రాము, నరసింహారెడ్డి, అబ్దుల్లా,నాగరాజు,దస్తగిరి వెంకటేష్, సుంకన్న, ఎల్లప్ప, రాఘవేంద్ర, నభిసాబ్, నరసప్ప, ప్రసాద్, శేఖర్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన

స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**చిన్నమండెం సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా.ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## మెరుగైన వైద్యం కోసం బాధితులకు ఎల్ఓసిలను అందజేసిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు:(సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు సోమవారం గొల్లపూడిలోని. .శాసనసభ్యుని కార్యాలయం లో బాధితులకు ఎల్ఓసిలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....మైలవరం నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 13 మందికి 29.10 లక్షల రూపాయలు తాజాగా మంజూరయ్యాయని, వీటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను బాధితులకు అందజేయడం జరిగిందని, లబ్ధిదారులు ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకొని తగు వైద్య చికిత్సలు పొంది ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత సూచించారు.అలాగే సీఎం సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యంతో బాధపడుతూ కష్టాలలో......ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసాయం ఎంతో ఊరటనిస్తోందని ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవి



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 29)**:ఎమ్మిగనూరు మండల పరిధిలో మల్కాపురం గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు. గ్రామ పరిసరాలను సందర్శించి ప్రజలతో సమావేశమయ్యారు. డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ డైరెక్టర్లుగా పదవి బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపిన...

ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 29** విజయవాడ లో ఎస్ ఎస్ కన్వెన్షన్ నందు ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నేడు పదవి బాధ్యతలు చేపడుతున్న పెండ్యాల రమాదేవి ని మరియు ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి చైర్మన్ కుప్పం రాజశేఖర్ని, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం. శ్రీనివాసులు, ఆయన వెంట కొయ్యలగూడెం మండల ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ. రవీంద్ర, మాజీ ఏఎంసి చైర్మన్ పారెపల్లి. రామారావు, కొయ్యలగూడెం మండలం ప్రధాన కార్యదర్శి బొబ్బర రాజు,కాకి. లక్ష్మి, జారం. చాందిని, ఆకుల. అరుణ, చెరుకూరి. రమ్య, చీటికిన. బాలగంగాధర్ తిలక్, గుబ్బ. రాంబాబు, గుడిమెట్ల. శేషారావు, ఉప్పాడ పెద్దిరెడ్డి, గంగుల. నాగు, జలదాని. తేజ, నల్లూరు. గోపి, పారేపల్లి. పవన్, నిమ్ము, జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఇబ్రహీంపట్నంలో వరద ప్రభావిత ప్రాంతాలను సోమవారం పరిశీలించారు. అలాగేఅక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ.....ఎగువన ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు దిగువకు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ నుంచి వరద నీటిని విడుదల చేస్తున్నారని, వరదనీటి ప్రవాహం 6.80 లక్షల క్యూసెక్కులకు పైగా ఉందన్నారు.అలాగే ఇబ్రహీంపట్నం లో పుష్కర నగర్, ఇసుక రేవు ప్రాంతాల్లో లోతట్టు ఏరియాలో వరదనీరు చేరిందని,ఇక్కడ నివాసితులు 41 కుటుంబాలకు ప్రత్యేకంగా ఇళ్లస్థలాలు ఇచ్చామన్నారు. కానీ వారు ఆయా స్థలాలకు వెళ్లకుండా ఇక్కడే ఉంటున్నారని అన్నారు. వారికి స్థానిక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామని,నేడు మధ్యాహ్నానికి వరద తగ్గుముఖం పట్టిందని,రేపటికి మరింత తగ్గే అవకాశం ఉందన్నారు. నివాస ప్రాంతాల్లో వరదనీరు వెళ్లిపోగానే వెంటనే పారిశుద్ధ చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.పవిత్ర సంగమం వద్ద వరదల నేపథ్యంలో రద్దు చేసిన విజయనర్తనం ఉత్సవాలు తిరిగి పునరుద్ధరించేందుకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని:

## జిల్లా సాధన సమితి




**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 29):** వైయస్సార్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ ఎమ్మిగనూరు మండల తాసిల్దార్ ఆఫీస్ వరకు ధర్నా చేస్తూ తదనంతరం ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు కామాలే గణేష్ గారి నాయకత్వంలో ఆదోని సాధన సమితి నాయకులు కలిసి మండల డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి.శతాబ్ద కాలంగా అభివృద్ధికి నోచుకోని రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలకు బలి అయిన ప్రాంతం పశ్చిమ ప్రాంతం అని చెప్పవచ్చు.మరి ముఖ్యంగా ఈ ప్రాంతంలో కనీస ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అయిన విద్య వైద్యము ఉపాధి లేక ఈ ప్రాంతా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి పశ్చిమ ప్రాంత ప్రజలపై రాజకీయ నాయకులు వివక్షతను వీడి ఆదోని జిల్లా గురించి ఈ పశ్చిమ ప్రాంత నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క గౌరవ శాసనసభ్యులు అందరూ కూడా అసెంబ్లీలో గలమెత్తి ఆదోని జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆదోని జిల్లా ఏర్పడకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు 2029 సార్వత్రిక ఎన్నికల్లో నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి సభ్యులు కోదండ, వాల్మీకి దస్తగిరి మాల నరసన్న పందికోన ఈరన్న, టీచర్ నాగన్న, హరే కృష్ణ, రుక్మాన్ భాష, అనీఫ్, బీసీ బతకన్న, స్వామి దాస్,ఎం. నర్సప్ప, ముగితి ప్రతాప్, సత్తన్న వివిధ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయక్ వర్మ సేవలు ప్రశంసనీయం

దీ కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ప్రముఖ బిల్డర్,వ్యాపార వేత్త, ఆధ్యాత్మిక వేత్త సంపర సుధాకర శ్రీవినాయక్ వర్మ అందిస్తున్న సేవలు అభినందనీయమని ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అన్నారు.కిర్లంపూడి గ్రామానికి చెందిన సంపర సుధాకర శ్రీవినాయక్ వర్మ రాజమండ్రిలో బాగా స్థిరపడి గ్రామానికి ఏదో సేవ చేయాలన్న తపనతో ఇప్పటికే చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న గుబ్బాలమ్మ గుడికి సుమారు 12 లక్షల రూపాయలు విలువ చేసే వెండి కిరీటం బహుకరించారు.దీంతో పాటు చిల్లంగి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన సత్రానికి సుమారు 40 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు.చిల్లంగి గ్రామంలో ఉన్న గౌరీ కళ్యాణ మండపానికి 1,75,000 రూపాయల విలువ చేసే 5 ఎసిలను బహూకరించారు.చిల్లంగి శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి సుమారు 1లక్ష 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు ఇటీవల సంత మార్కెట్లో వేంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి 1 లక్షా 50 వేల రూపాయలు విరాళం అందజేశారు.దసరా ఉత్సవాలను పురస్కరించుకుని చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ఆలయానికి 10 లక్షల 40 వేల రూపాయలు విలువ చేసే 10 జతలు బంగారు సశతమానాలు, ముక్కు పుడకలు బహుకరిం చనున్నారు. వేలంక రామాలయంలో ఉన్న రామలక్ష్మణులు, సీత, ఆంజనేయ స్వామి వారి విగ్రహాలకు వెండి కిరీటాలు బహుకరించనున్నారు. దీంతో ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన సేవలను కొనియాడుతూ స్థానిక ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం సంపర సుధాకర శ్రీ వినాయక్ వర్మను ఘనంగా సత్కరించడమే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు సుధాకర్ స్నేహితులు సంగన వెంకటేశ్వరరావు, గొడే శేఖర్,దాడి పెద బుజ్జి,యల్లపు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కటిక చీకటిలో ఓ గ్రామం....

ఆ గ్రామం చీకటిలో బ్రతుకుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు...!



**వరికుంటపాడు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి ప్రతినిధి** వరికుంటపాడు మండలంలోని జి కొండ రెడ్డి పల్లి పంచాయతీ గల జి కొత్తపల్లి ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలల నుండి కారు చీకట్లో బ్రతుకుతున్నటువంటి కుటుంబాలు.. చీకట్లో ఏ సమయంలో ఏ విషపురుగు వస్తుందో, ఏమవుతుందో అనే భయంతో నీకు బిక్కు బిక్కుమంటున్న గ్రామస్తులు...! గ్రామంలో వీధిలైట్లు లేకపోవడం ఎంతో బాధాకరమైన విషయం అంటూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు..? మమ్మల్ని మా గ్రామాన్ని పట్టించుకోనే నాథుడు లేకుండా పోయెనే అనే ఆలోచనతో బతుకుతున్నారు...? సంబంధిత లైన్ మ్యాన్ కు ఎన్నోసార్లు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. కారు చీకటిలో నివసిస్తున్నటువంటి మాకు మా పిల్లలకు జరగరాని ఇబ్బంది జరిగితే ఎవరు దీనికి బాధ్యులు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు..? మా పంచాయతీలో అధికారులు ఉన్నారా లేరా అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు..? లైన్ మ్యాన్ కు గ్రామస్తులు సకల సౌకర్యాలు కల్పిస్తే స్టైల్ గా వచ్చి చూసి అలా వెళ్తారు..? లైన్ మ్యాన్ ఉద్యోగం గ్రామస్తులు సగం చేయాల్సి వస్తుంది...?గ్రామంలో ఏదైనా ఇబ్బందులు జరిగితే గాని స్పందించని అధికారులు..? లైన్ మ్యాన్ కు ఆ గ్రామం నుంచి ఎవరైనా ఫోన్ చేసి మా గ్రామంలో వీధిలైట్లు వెలుగుటం లేదు మా పిల్లలు మేము చీకటిలో నివసిస్తున్నాం, అని తెలిపిన ప్రయోజనం లేకుండా పోతుంది..అయ్యా ఇప్పటికైనా మా గ్రామంలో వీధిలైట్లు వెలిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని... కారు చీకటిలో నుండి మమ్మల్ని మా పిల్లలని కాపాడండి అంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## అప్పలరాజుగూడెం పంచాయతీ నందు మహిళల ఆరోగ్యం కోసమే 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్'

తెలుగు యువత అధ్యక్షులు గన్నిన. సురేంద్రనాథ్ చౌదరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 29** పోలవరం నియోజకవర్గం టి.నర్సాపురం మండలం అప్పలరాజుగూడెం పంచాయతీ నందు స్వస్థ నారీ స్వ సస్థ అభియాన్ కార్యక్రమంలో మహిళల యొక్క ఆరోగ్యం మరియు మహిళల యొక్క ఆవశ్యకతను వివరించటం జరిగింది.అలాగే జీఎస్టీ తగ్గించడం వలన సామాన్య ప్రజానీకానికి జరిగిన మేలు గురుంచి చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో అప్పలరాజుగుడెం నీటిసంఘం అధ్యక్షులు తాళ్ల. దుర్గారావు, పోలవరం నియోజవర్గ తెలుగుయువత అధ్యక్షులు గన్నిన. సురేంద్రనాథ్ చౌదరి, సెక్రెటరీ కుమార్ బాబు,ఏ ఎన్ ఎం, చాందిని,ఆశ వర్కర్స్, సచివాలయం సిబ్బంది,పీహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీ పై అవగాహన ర్యాలీ




**తాళ్లపూడి, సెప్టెంబర్29, ప్రజాజ్యోతి న్యూస్** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఇంటి ఇంటికి ప్రచారంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ హారికా గుప్తా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరావు మాట్లాడుతూ సిడిఎన్సిడి సర్వే లో ఇంటికి ఇంటికి వెళ్లినప్పుడు జీఎస్టి తగ్గిన విషయా ల పై ప్రజలకు అవగాహన కల్పిం చాలని కోరారు. ఎంపిహెచ్ఎ స్ ఆశాబేగం మాట్లాడుతూ జీఎస్టీ తగ్గడం వలన హెల్త్ ఇన్సూరెన్స్ తగ్గిందని ఈ అవకాశాన్ని ఆశాలు కూడా ఉపయోగించుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశావ ర్కర్లు ,పిహెచ్ సి సిబ్బంది పాల్గొ న్నారు

## సాహిత్య కిరీటి పురస్కారాన్ని అందుకున్న డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్



**తాళ్లపూడి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్** ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ తో పాటు 36 వరల్డ్ రికార్డ్స్ సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక 155 వ కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియం నందు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ కళా వేదిక సి ఈ ఓ డా కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సుమారు 150 మంది కవులకు, రచయితలకు, సామాజిక సేవా కార్యకర్తలకు సాహిత్య కిరీటి పురస్కారాన్ని అందచేశారు. తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, వ్యాసకర్త, ప్రచురణ కర్త, జర్నలిస్ట్, ఉపాధ్యాయులు, సామాజిక సేవ కార్యకర్త డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్,జాతీయ ప్రధాన కార్యదర్శి డా టి పార్థ సారథి, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం ల చేతుల మీదుగా డా ప్రమోద్ సాహిత్య కిరీటి పురస్కారాన్ని అందుకున్నారు.

## కొత్త స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన ఐ టిడిపి అధ్యక్షులు వీరేష్



**నందవరం ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 29):** ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం నది కైరవడి గ్రామం లో కొత్త స్మార్ట్ రైస్ కార్డులు ఐ టిడీపీ అధ్యక్షులు వీరేష్, వీఆర్వో కొండన్న పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి చేకూర్చే విధంగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ నాయకులు బజారి,వీర రెడ్డి, మహబూబ్బాష, తాయన్న, వీరాంజనేయులు, శివకుమార్, లక్ష్మి కాంత్, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జన్మన్ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన హౌసింగ్ పి.డి బాబు నాయక్.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధి పుట్ట చింత గ్రామ లబ్ధిదారులకు జన్మన్ పథకం కింద మంజూరై నిర్మిస్తున్న ఇళ్లనుసోమవారం నాడు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్( .పి.డి ) బాబు నాయక్ పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మిస్తున్న ఇళ్లకు ప్రభుత్వంరెండు లక్షల 39.వేల రూపాయలు మంజూరు చేయగా అదనంగా మరోలక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయవలసి ఉందని. నిధులు మంజూరు అయిన వెంటనే లబ్ధిదారులు ఖాతాలోజమ చేయడం జరుగుతుందని పి.డి సూచించారు. త్వరగాఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే పూర్తి సొమ్ము చెల్లించడం జరుగుతుందని తెలిపారు అనంతగిరి మండల ఏ.ఈ నాగేశ్వరరావు సచివాలయ ఇంజనీరింగ్అధికారి ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు..

# వినాయక సాగర్ పార్కులో దెబ్బతిన్న చిన్నపిల్లల ఆట వస్తువులు, క్రీడా పరికరాలు మార్చండి

తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ కు కాంగ్రెస్ పార్టీ వినతి



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి వినాయక సాగర్ పార్కులో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తాము ఆందోళనకు దిగుతామని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నగరపాలక సంస్థ కమిషనర్ కు స్పష్టం చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ గతంలో ఈ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు. తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని ఈ పార్కులో చిన్న పిల్లలు ఆడుకునే వస్తువులు బొమ్మలు అలాగే పెద్దలు ఉదయం, సాయంత్రం నడకతో పాటుగా వ్యాయామం చేసుకోవడానికి వీలుగా అనేక పరికరాలను ఏర్పాటు చేసి ఉన్నారని చెప్పారు. ప్రతిరోజు ఈ పార్కు వెయ్యి మందికి తగ్గకుండా స్థానిక ప్రజలు వస్తున్నారని చెప్పారు. సాయంత్రం పూట పిల్లలతో పాటు ఇక్కడికి వస్తున్న పెద్దలు ఇక్కడి ఆట వస్తువులను చూసి ఆవేదనకు గురవుతున్నారని వివరించారు. కొన్ని ఆట వస్తువులు విరిగిపోవడం మరికొన్ని పాక్షికంగా దెబ్బతిని ఉన్నాయన్నారు. ప్రత్యేకంగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఏనుగు, సింహం, ఎలుగుబంటు, కొంగ వంటి బొమ్మలు రంగులు కోల్పోయి కళావిహీనంగా కనిపిస్తున్నాయని అలాగే దెబ్బతిని ఉన్నాయని తెలియజేశారు. వీటిని మరమ్మతు చేయించడం ద్వారా పిల్లలు ఎక్కువగా ఆడుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. దెబ్బతిన్న చిన్నపిల్లల ఆట వస్తువులను మరమ్మతు చేయించాలని కోరారు. పెద్దలు వ్యాయామం కోసం ఏర్పాటుచేసిన ఎక్సర్సైజ్ పరికరాలు సైతం కొన్ని విరిగిపోయి ఉన్నాయని మరికొన్ని ఊడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నగరంలో ఇతర పార్కులు కన్నా ఇక్కడే ఎక్కువ మంది యువతి యువకులు, వృద్ధులు సైతం వాకింగ్ కు వచ్చి వ్యాయామం చేయడం జరుగుతోందని పాడైన వాటిని కూడా ప్రజలకు ఉపయోగపడేలా వినియోగంలోకి తేవాలని వారు కోరారు. పిల్లలు ఆడుకునే ప్రాంతాల్లో అలాగే పెద్దలు వాకింగ్ చేసే ప్రాంతాల్లో దట్టమైన పొదలు ఉన్న కారణంగా విషపురుగులు సంచారం ఎక్కువైందని, సాయంత్రం వేళల్లో ఏక్షణాన ఏమవుతుందోనన్న భయం అందరిలో పెరుగుతోందని తెలిపారు. ఈనేపథ్యంలో పెరిగిన పొదలను తొలగించాలని వారు కమిషనర్ కు తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండటంతో పార్కుకు వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక సాగర్ చెరువు అపరిశుభ్రంగా ఉన్న కారణంగా విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తోందని, పార్కుకు ఉదయం, సాయంత్రం వాకింగ్కు వచ్చే ప్రజలు చెరువు పరిసర ప్రాంతాల్లో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరోగ్యకర వాతావరణ కోసం వచ్చేవారికి దుర్గంధ పూరిత వాతావరణం ఎదురవుతోందని వివరించారు. చెరువును శుభ్రం చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటుగా చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయన నరేంద్ర బాబు తిరుపతి కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు గొడుగుచింతల గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లులు, గురువులు, మార్గదర్శకులుగా వ్యవహరించాలి...

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
- 30 మంది అంగన్వాడీ సిబ్బందికి నియామక పత్రాలు అందజేత...!



**కావలి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి ప్రతినిధి** అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు తల్లులుగా,గురువులుగా, మార్గదర్శకులుగా వ్యవహరించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సూచించారు.కావలి నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు ,హెల్పర్స్ ఉద్యోగాలకు నియమితులైన 30 మందికి సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి,సిడిపిఓ సౌజన్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపికలో ఎలాంటి తప్పులు జరగకుండా తగిన పరిశీలనలు చేసి,అర్హత ఉన్నవారికే ఉద్యోగాలు ఇచ్చామని ఎమ్మెల్యే చెప్పారు.మీ ప్రవర్తన,మీ నైజం,మీ బాధ్యతా భావం చూసి ఈ నియామకాలు జరిగాయని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం ఆలోచించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామాల్లో తల్లి-బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ నియామకాలతో కొత్తగా ఎంపికైన మహిళలు గ్రామాల్లో పవిత్రమైన సేవా వృత్తిలోకి అడుగుపెడుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగం అంటే కేవలం జీతం కాదని, బాధ్యతని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు పౌష్టికాహారం చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి బిడ్డ ఆరోగ్యవంతంగా పెరగడం కోసం కృషి చేయాలని చెప్పారు.72 నెలల వయస్సు వరకూ పిల్లలు అంగన్వాడీ కేంద్రాల ఆధీనంలో ఉంటారని,మీరు వారికి మొదటి గురువులు, మొదటి మార్గదర్శకులని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పిల్లల్లో లోపాలను గుర్తించి తల్లిదండ్రులకు తెలియజేయడం, విద్యాబుద్ధులు నేర్పించడం మీ బాధ్యత అని వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామస్తుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా





- కిడ్నీ వ్యాధికి గురి కావడానికి గల కారణాలు అన్వేషించేలా ప్రత్యేక చర్యలు చేపడతా
- కిడ్నీ వ్యాధితో మృతి చెందిన వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామస్తులు ఎదుర్కొంటున్న కిడ్నీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానాన్ని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. కృష్ణాపురం గ్రామంలో ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతి చెందిన గార వెంకటమ్మ కుంటుంబాన్ని ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిడ్నీ సమస్య గ్రామస్తులను పట్టి పీడిస్తుందన్నారు. ఇప్పటివరకు సుమారు 20 మంది వరకు కిడ్నీ వ్యాధి బారిన పడి మృతి చెందడం దారుణమన్నారు. కిడ్నీ వ్యాధికి గ్రామస్తులు గురికావడానికి ప్రధాన కారణాలను అన్వేషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ,జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తాన్ననారు. గ్రామంలో త్రాగేందుకు ఉపయోగిస్తున్న నీటిని పరీక్షల కొరకు విజయవాడ పంపిస్తానని అవసరమైతే తెలంగాణ పంపిస్తానని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో చాలా మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ దయాలసిస్ చేయించుకుంటున్నారని మిగతా వారు ఈ వ్యాధి బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ,వ్యాధిని గల కారణాలను కనుగొనాలని పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా జనసేన కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు గార బాబూరావు ,కార్యకర్త రాంబాబు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సచివాలయ ఉద్యోగులకు అవగాహన సదస్సు...!



**సీతారాంపురం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్య తరగతి వర్గాలకు రోజువారీ ఉపయోగించే వస్తువుల పైన కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్ యందు వస్తువుల రేట్లు తగ్గించడం జరిగినది, కానీ ప్రజలు పాత రేట్లకే వ్యాపారస్తులు అమ్ముతున్న వస్తువులను కొంటున్నారు, జిఎస్టి 2.0 మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న కారణంగా అవగాహన కల్పించాలని డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సుజాత భాయ్ సచివాలయ సిబ్బందికి తెలియజేశారు, గ్రామంలోని ప్రజల దగ్గరకు వెళ్లి వారికి జీఎస్టీ గురించి వివరంగా అర్థమయ్యేటట్లు ప్రతి వ్యాపారస్తులకు, ప్రతి ఇంటికి వెళ్లి వారికి వివరంగా తెలియపరచాలని అన్నారు, కిరాణా దుకాణాల్లో, సిమెంటు ఐరన్ దుకాణాలలో ఇప్పటికీ పాత జీఎస్టీ రేట్లకి వస్తువులను అమ్ముచు వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు, ముఖ్యంగా నిత్యవసర వస్తువులు, మందులు రేట్లు కొత్త జీఎస్టీ విధానాలలో చాలా వరకు తగ్గించబడ్డాయి, పేద ప్రజలకు అందుబాటులో ఉన్న వస్తువులు రేట్లు పూర్తిగా తగ్గిన కారణంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా దసరా మామూలు వసూలు చేస్తున్న పంచాయతీ సిబ్బంది....!



**సీతారాంపురం సెప్టెంబర్29 ప్రజా జ్యోతి ప్రతినిధి** మేజర్ పంచాయతీ నందు చెత్త సేకరించే వ్యక్తులు దసరా మామూళ్ల రూపంలో గ్రామంలోని వీధుల యందు ప్రజల దగ్గర దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు, ప్రజలకు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ వారానికి మూడు రోజులు చెత్త సేకరణ చేస్తున్నారు, వీరిని పంచాయతీ అధికారులు ఏమి పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు తప్ప వీరి మీద ఏం చర్యలు తీసుకోవట్లేదు, దసరా మామూలు అనేది వారి వ్యక్తిగతంగా ఇచ్చేదే తప్ప డిమాండ్ చేయటం తగదని చెత్త సేకరించే వ్యక్తులకు పంచాయతీ కార్యదర్శి చెప్పవలసిన అవసరం ఉన్నది, అంతేకాకుండా గ్రామంలోని మోడల్ స్కూల్ హాస్టల్ కు పోయే దారి గాఢాంధకారంగా చిమ్మ చీకట్లో హాస్టల్ విద్యార్థినులు విష సర్పాలతో భయపడుతుంటే దారి పొడవునా వీధిలైట్లు ఉన్న అవి పనిచేయటం లేదని వారు వాపోతున్నారు, పంచాయతీ అధికారులు అవి ఏమి పట్టకుండా ఒక ప్రైవేటు వ్యక్తిని అడగమని చెప్పటం హాస్యాస్పదం, మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థినులు కరెంటు లేక చీకట్లో పాములు హాస్టల్ లోకి వస్తున్నాయని విలేకరులకు తెలియజేశారు, ప్రభుత్వం పంచాయతీలకు కేటాయించిన నిధులు ఏమైనట్లు అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు, కనీసం వీధిలైట్లు వేయలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని అర్థమవుతుంది, మండలంలోని ఎంపీడీవో బదిలీ కారణంగా కింది స్థాయి ఉద్యోగస్తులు ప్రజలకు సమాధానం ఇవ్వటం లేదు, పై సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కంచి కామాక్షి ఆలయంలో వైభవంగా అక్షరాభ్యాసాలు

- సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం
- విశేషంగా అమ్మవారికి కుంకుమ పూజలు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** అమ్మ దయ ఉంటే విద్యతో పాటు సకల శుభాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న కంచి కామాక్షి ఆలయంలో విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 8 వ రోజు అమ్మవారు భక్తులకు సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు రామకృష్ణ శర్మ వేద మంత్రోర్చనల మధ్య చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. మూల నక్షత్రం సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ,తరణి ఉమామహేశ్వర రావు , సింహాద్రి ఈశ్వరరావు, గిడిజాల భాస్కరరావు, రమేష్,మోహన్, రమణ, తరిని శ్రీనివాసరావు అప్పలరాజు, ధర్మవరపు భాస్కరరావు, శ్రీను, ముందూరు కోటేశ్వరరావు, జరజాపు సూరిబాబు, సంఘ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపుపై ఐ ఎఫ్ టి యు నిరసన




**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**రాష్ట్రంలో పని గంటలు పెంచుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రద్దు చేయాలని, 8 గంటల పనివిధానం కొనసాగించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ ఆధ్వర్యంలో పని గంటల పెంపును నిరసిస్తూ సోమవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.బి. సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చిపెట్టేందుకు కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తున్నారని, కార్మికుల్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్రం బాటలోనే పయనిస్తు న్నారని విమర్శించారు. రాష్ట్రంలో షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్లో పని చేసే కార్మికుల వేతనాలు గత 15-20 ఏళ్లుగా సవరించలే దని, వాటిని సవరించాలని కార్మిక సంఘాలు కోరుతున్నా వాటి గురించి పట్టించు కోకుండా,కార్మికల పని గంటలు పెంచటానికి మాత్రం కూటమి ప్రభుత్వం ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. లేబర్ కోడ్లను, పనిగంటల పెంపును ఉపసంహరించు కోకుంటే కార్మికులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు గుంతకల్లు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, కమిటీ సభ్యులు రాందాస్, నారాయణ, భాషా, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ సన్మాన సభ





పదవి వీరమణ పొందిన ఎఆర్ డిఎస్పీ,భాస్కర్ రావు,ఎఎస్సై శివరామి రెడ్డి లను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 29 కర్నూలు జిల్లాలో** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు, సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు.ఈ సంధర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో పదవి వీరమణ పొందిన ఆర్మూడు రిజర్వుడు కు చెందిన డిఎస్పీ కె. భాస్కర్ రావు ను,వెల్దుర్తి పియస్ కు చెందిన ఎఎస్సై బి. శివరామిరెడ్డి లను జిల్లా ఎస్పీ గారు శాలువ,పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.వారి కుటుంబీకులతో మనుమండ్లు మనమరాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా,కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్,సిఐ లు తేజమూర్తి, కేశవ రెడ్డి,శివశంకర్, గుణశేఖర్ బాబు,వేణుగోపాల్,ఆర్ ఐలు జావేద్,నారాయణ, ఆర్ ఎస్సైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీవీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి ( సెప్టెంబర్ 29):**స్థానిక పట్టణంలో సోమప్ప కూడలి లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చిత్రపటానికి మాల బేగరుల సంఘ నాయకులు మాల రంగయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాల బేగరులు శ్మశానంలో గుంతలు తవ్వుతున్న తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని కోరామన్నారు.ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాల బేగరుల సమస్యలను ప్రస్తావించడం చాలా సంతోషంగాఉందన్నారు. అందుకుగాను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి మా మాల బేగరుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కోశాధికారి మాల విజయలక్ష్మి, మాల బేగరులు,తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగిరి పరిసర ప్రాంతాల్లో కొత్త వ్యక్తుల కనిపిస్తే కేసులు నమోదు చేస్తాం

ఎస్సై ఎన్. సి మల్లికార్జున



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిడిరాయి, ఉప్పర్లపల్లె గ్రామాల పరిసర ప్రాంతాలలో ఎవరైనా వజ్రాలు వెతుకుతూ కొత్త వ్యక్తులు కనిపిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని జొన్నగిరి ఎస్సై ఎన్. సి. మల్లికార్జున తెలిపారు. సోమవారం వజ్రాల వెతికెందుకు వచ్చిన కొత్త వ్యక్తులకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకనుంచి ఈ ప్రాంతంలో ఎవరు కొత్త వ్యక్తులు కనిపించకూడదని తెలిపారు. కొత్త వ్యక్తులు రావడం వల్ల ఈ ప్రాంతంలో దొంగతనాలు జరుగుతున్నాయని, దీంతో గ్రామాలలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. అలాగే యువత కూడా చెడు మార్గంలో నడిచెందుకు అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో ఇక నుంచి ఈ ప్రాంతంలో వజ్రాలు వెతుకుతూ కొత్త వ్యక్తులు కనిపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. అలాగే కొత్త వ్యక్తులకు ఎవరైనా వజ్రాల వ్యాపారస్తులు గాని, హెూటల్ నిర్వాహకులు గాని ఆశ్రమం కల్పిస్తే అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఫోన్ ఇవ్వలేదని బాలుడి ఆత్మహత్య



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 29 ):** మున్సిపల్ పరిధిలో విషాద ఘటన జరిగింది. పోలీసుల వివరాల మేరకు వెంకటాపురానికి చెందిన శేఖర్ కుమారుడు (12) ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. సెల్ఫోన్ ఎక్కువగా చూస్తున్నాడని తల్లిదండ్రులు అతడిని మందలించారు. ఆ తర్వాత ఫోన్ లాక్కోవడంతో బాలుడు మనస్తాపానికి గురయ్యాడు. ఉరేసుకోగా వెంటనే కుటుంబ సభ్యులు గుర్తించి ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.అప్పటికే అతను మృతి చెందాడు చెందినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## తుగ్గలి లో వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లో సోమవారము వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, వైసిపి కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, అట్లా గోపాల్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, శభాష్పురం హనుమంతు, జడ్పిటిసి పులికొండ నాయక్ , మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్ మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప, చెన్నంపల్లి వెంకట్రాంరెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి, లాలు, జొన్నగిరి రఘు ఎర్రగుడి నారాయణ రాంపురం గంగాధర్, వడ్డే వెంకటరాముడు తదితరులు మాట్లాడుతూ ఎక్కడైనా అధికారులు గానీ, ఎవరైనా రాజకీయ నాయకులు గానీ, పోలీసులు గాని వైసీపీ నాయకులు ను కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఈ యాప్ నందు వారి పేర్లు నమోదు చేయాలని తెలిపారు. ఇబ్బందులు గురి చేసిన అధికారులు, ఇతర పార్టీ నాయకులపై వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని వారు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలని, కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందని అన్నారు. వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుందని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని అది మూడు నెలలైనా.. మూడేళ్ల తర్వాత అయినా వచ్చేది వైసీపీనే అని వారు ధీమా వ్యక్తం చేశారు. అధికారులు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ ల మాటలు విని ముందుకెళ్తే భవిష్యత్లో ఎక్కడ ఉన్నా అధికారులను చట్టం ముందు నిలబెడతాం. ఎవరికి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్ లో నమోదు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ ప్ర భుత్వంలో బాధితులు ఎవరైనా సరే డీబీ. డబ్ల్యూ ఈవైఎస్ ఆర్సీపీ.కామ్ అనే వెబ్సైట్లో నమోదు చేయవచ్చు. అదే విధంగా 040-49171718 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు

## 27 పునరావాస కేంద్రాలు సిద్ధం

కలెక్టర్ వినోద్ కుమార్

**5783 కుటుంబాలకు, 14391 మందికి సురక్షిత వసతి**



**బాపట్ల సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి విభాగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐ.ఏ.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం రేపల్లె మండలంలోని పెనుమూడి, పల్లెపాలెం, చాట్రగడ్డ, బొబ్బర్లంక, పిరాట్లంక, లంకేవానిదిబ్బ వంటి ముంపు ప్రమాదానికి గురయ్యే గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన ఆర్డీఓ ఎన్. రాజ్యలక్ష్మి, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డీపీఓ ప్రభాకర్ రావుతో కలిసి పరిశీలించారు.జిల్లాలో మొత్తం 27 హెబిటేషన్లు, 27 రీహెబిటేషన్లు గుర్తించి 5783 కుటుంబాలు, 14391 మందికి పునరావాస ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. 188 గదుల్లో సుమారు 19,920 మందికి సురక్షిత వసతి కల్పించవచ్చని వివరించారు.ప్రజలతో మాట్లాడిన ఆయన,మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఇక్కడే మిమ్మల్ని చూసుకుంటారు. ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారులను సంప్రదించండి అని సూచించారు. వైద్యసిబ్బంది ఎల్లప్పుడూ కేంద్రాల్లో ఉండాలని, అవసరమైన మందులు, శానిటేషన్ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఆదివారం ముందుగా కలెక్టర్ పెనుమూడి వద్ద కృష్ణానది పరివాహ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడి బోట్ల లభ్యతను కూడా పరిశీలించారు. వరద నీరు పూర్తిగా తగ్గే వరకు పునరావాస కేంద్రాలను వదిలి వెళ్లరాదని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, వీఆర్ఓలు, వీఆర్ఏలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రైతన్నలకు అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

బ్రాహ్మణక్రాకలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల

రైతు ప్రభుత్వం అనగానే గుర్తొచ్చేది తెలుగుదేశమే ఎమ్మెల్యే కాకర్ల సురేష్




**జలదంకి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో ఖరీఫ్ సీజన్ సందర్భంగా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ మహెూత్సవంలో గౌరవనీయులైన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతన్నలతో మాట్లాడుతూ, "రైతు ప్రభుత్వం" అనగానే గుర్తొచ్చే పేరు తెలుగుదేశం ప్రభుత్వం అని స్పష్టం చేశారు.రైతు రాబడి పెరిగే దిశగా, రైతు కష్టాలు తగ్గించే దిశగా, రైతు గౌరవం కాపాడే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్క అడుగూ వేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం రైతన్నకు అండదండలుగా నిలిచి, ఆయనకు రావలసిన ప్రతి హక్కు, ప్రతి లబ్ధి సమయానికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు.అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, రైతు బిడ్డల భవిష్యత్తు బలపడేలా కృషి జరుగుతోందని చెప్పారు. అంతేకాకుండా రైతన్నలు ఆర్థికంగా బలపడే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేశారు.అలాగే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రైతు సమాజానికే కాకుండా, ప్రతి గ్రామీణ కుటుంబానికీ దీవెనలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఆ పథకాలతో రైతు మాత్రమే కాదు, పల్లె ప్రజలందరి జీవితాలు సుఖసమృద్ధులతో నిండిపోతాయని గౌరవ శాసనసభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు.రైతు చెమట చుక్క ప్రతి ఒక్కటి ధాన్యపు గింజగా మారుతుంది. ఆ గింజతోనే దేశం జీవిస్తుందని, అలాంటి రైతన్నకు అండగా నిలబడటమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని శ్రీ కాకర్ల సురేష్ గారు కులంకుశంగా తెలియజేశారు.

## వ్యవసాయ యాంత్రికరణలో డ్రోన్లు పంపిణీ..



**దుత్తలూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సోమవారం ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం గ్రామంలో అగ్రికల్చర్ ఆధ్వర్యంలో మాలకొండ స్వామి రైతు మిత్ర గ్రూపు సభ్యులకు సబ్సిడీ కింద డ్రోన్ పంపిణీ చేయడం జరిగిందనిమండల అగ్రికల్చర్ ఆఫీసర్ మదన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులు మందులు పిచికారి చేయాలనుకుంటే డ్రోన్ ద్వారా సులభతరంగా చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో పరికరాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు పాముల సుబ్బరాయుడు, సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు, యూనియన్ బ్యాంక్ పిల్డ్ ఆఫీసర్ సొసైటీ సెక్రటరీ లోకనాథ్ , ఈగ మాలకొండ రెడ్డి, పైలెట్ ఈగ మహేష్ ,వెంకట రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్ర, మాల్యాద్రి, చేజర్ల పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గరుడ సేవలో ఉప్పొంగిన భక్తి పారవశ్యం...

- భజనలు, నృత్యం చేసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు బ్యూరో సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారికి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఆదివారం సాయంత్రం ప్రధాన ఘట్టం గరుడ వాహన సేవ అంగరంగవైభవంగా జరిగింది. గరుడ వాహనాధీశుడైన మలయప్పస్వామివారు.. తరలివచ్చిన భక్త జనకోటిని కటాక్షిస్తూ.. దర్శన భాగ్యం కల్పించారు. గరుడ సేవలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి గారు.. గోవింద నామ స్మరణల మధ్య భక్తిపారవశ్యంతో భజనలు, నృత్యం చేశారు. ప్రత్యేక వాయిద్యాన్ని చేతబూని నృతకారులతో కలిసి పాదం కలిపారు. వేంకటేశ్వరస్వామివారిపై అచంచలమైన భక్తి విశ్వాసాలను చాటారు.

## జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ లో వరల్డ్ హార్ట్ డే ర్యాలీ

హాస్పిటల్ డాక్టర్ ఎండి ఎస్వి చంద్రశేఖర్ కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ వీరి ఆధ్వర్యంలో ర్యాలీ




**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 29** కర్నూలు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా,జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ ర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీని హాస్పిటల్ డాక్టర్ ఎండి ఎస్ వి చంద్రశేఖర్ కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దిన్ ప్రారంభించారు. కొత్తబస్టాండ్ నుంచి రాజ్ విహర్ కూడలి వరకు ఈర్యాలి కొనసాగింది.గుండె వ్యాదులు రాకుండా ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు పాటించాలని సీఐ. మన్సూరుద్దిన్ తెలిపారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎస్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం, నడక ప్రతి రోజు చేయాలని డాక్టర్లు సూచించారు. రాజ్ విహార్ కూడలి వద్ద గుండె వ్యాదులకు సంబంధించి వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర. జనరల్ మేనేజర్ యు నదీమ్,రమణబాబు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకగా బట్టలు పంపిణీ చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి

**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపాలిటీ రాష్ట్ర పరిశుభ్రత జాబితాలో అట్టు అడుగున ఉండేది. గత ప్రభుత్వం లో ఎక్కడ చూసినా చెత్తతో కూడిన రోడ్లు ఉండేవి. కానీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శుభోదయం కార్యక్రమం నిర్వహించి ప్రతి వార్డు పర్యవేక్షించినప్పుడు ప్రజలు అనేక సమస్యలను మన దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కొక్క సమస్యను పరిష్కరిం చుకుంటూ నేడు రాష్ట్రంలోనే పరిశుభ్రమైన మున్సిపాలిటీ లలో మనకు 78వ ర్యాంకు రావడం జరిగింది. దినంతటికీ ఒక ప్రణాళిక ప్రకారం గ్యాంగ్ వరకు నిర్వహించి మున్సిపల్ సానిటరీ సిబ్బంది సహకారం తో స్థాయికి చేరుకోగలిగాము. ఇంతే కాకుండా రాష్ట్రంలో మొదటి స్థానంలో చేరేవరకు కృషి చేయాలని, మున్సిపల్ అధికారులను, వార్డు కౌన్సిలర్లు ఇన్చార్జిలను, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులను కోరారు. అనంతరం దసరా పండుగ కానుకగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ భవాని, పట్టణ అధ్యక్షులు ముక్కన్నగారి గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి మరియు వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జిలు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.



# వివక్షకు దారి తీస్తున్న శాసనాలు పట్ల చర్యలు తప్పవు ఎమ్మార్వో రామ్మోహన్

**పౌరహక్కుల దినోత్సవం గ్రామసభకు హాజరైన ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు బలగాలు**

**జి.చెర్లోపల్లి సర్పంచి కుమారుడు తీరుపై మండిపడిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు**

**ఉదయగిరి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఉదయగిరి మండల కేంద్రమైన బిజి.చెర్లోపల్లిడాక్టర్. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక ప్రకారం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు జాతుల ప్రజలపై వివక్షత, అంటరానితనం, అత్యాచారాలు, దాడులు అరికట్టే దిశగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెం.128 ప్రకారం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సోమవారం ఉదయగిరి మండలం, జి.చెర్లోపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గ్రామసభను ఏర్పాటు చేసిన మండల తహశీల్దార్ ఎల్. రామ్మోహన్ అధ్యక్షతలో పోలీసు బలగాల మధ్య ఎస్సీ కాలనీ నందు నిర్వహించడం జరిగింది. ఈ మేరకు పౌర హక్కుల దినోత్సవం గ్రామసభకు ప్రత్యేకంగా విచ్చేసిన జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్, సీనియర్ న్యాయవాది ఆరవ దొరస్వామి, దుడ్డు రమేష్ బాబు. ఈ మేరకు తహశీల్దార్ రామ్మోహన్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు అందరితో కలిసి ఎస్సీ కాలనీలో ఈ దినం పౌర హక్కుల దినోత్సవం గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వారి ప్రత్యేకమైన సూచనల మేరకు జి.చెర్లోపల్లి గ్రామంలో తలెత్తిన ఇరుమర్గాల సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడతామని, భవిష్యత్తులో హిందూ శాసనాలు పట్ల దేవుళ్ళ పేరుతో కట్టుబాట్లు వంటి వివక్షతను స్థానిక దళితులపై ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపక తప్పదని తెలిపారు. ఎస్సై ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో దేవుళ్ళ పేరుతో కులాల మధ్య వర్గ విభేదాలు, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన లేదా శాంతిభద్రతలకు విగాథం కలిగించే అసాంఘిక శక్తులపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. గ్రామంలో శాంతియుత వాతావరణంలో అన్ని కులాల వర్గాలు వారు స్నేహభావంతో



ఉండాలని సూచించారు. జి. చెర్లోపల్లి గ్రామ సమస్యలు తలెత్తడానికి కారకులైన గ్రామ సర్పంచి కుమారుడు శ్రీనివాసులు తీరుపై తీవ్రస్థాయిలో మండిపడిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్. అనంతరం జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు కులవివక్ష నిర్మూలనపై పోలీసులు బలగాల మధ్య ఎస్సీ ప్రజలతో పౌర హక్కుల దినోత్సవం అవగాహన ర్యాలీగా పర్యటించిన అధికారులు మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పలు సమస్యలను గుర్తించినారు.

**జి. చెర్లోపల్లి ఎస్సీ కాలనీలో ప్రధాన సమస్యలు**

1. హిందూ శాసనాలు పట్ల గ్రామాల్లో తలెత్తిన వివాదంపై ఎంపీడీవో గ్రామ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 2. ఆరు నెలల నుంచి నేర్పియోగం ఉన్న వాటర్ ట్యాంక్ ను వెంటనే పరిష్కరించి సకాలంలో ఎస్సీ కాలనీకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. 3. ప్రభుత్వ భూమిని ఆక్రమించి దొడ్లు వేసిన వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. 4. సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 5. ఎస్సీ కాలనీలో వీధిలైట్లు సమస్యను కూడా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 6. ఎస్సీలకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధి హామీ పథకం పనుల అవినీతిపై నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కార్యవర్గం సభ్యులు దుడ్డు రమేష్ బాబు, ఎన్జీవ ప్రతినిధులు పీవీ రమణయ్య, ఉదయగిరి మండల ఎస్సీ,ఎస్టీ నాయకులు మరియు మహిళలు గ్రామ ప్రజలు భారీగా పాల్గొనడం జరిగింది.

# నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం తగదు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన..

**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి వినతి పత్రం..**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 29** జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం తగదని, ప్రజలు, గిరిజనుల ఆమోదం లేకుండా సర్వే ప్రక్రియ ప్రారంభించడం అన్యాయమని, రెండు పంటలు పండే భూములు కాకుండా పంటలు సాగులో లేని భూముల్లో లేదా సమీప అటవీ భూముల్లో ఆయుధ డిపో ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆమోదం మేరకే ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. 30 యాక్ట్, 144 సెక్షన్లు అమలు చేసి పోలీసులు చేస్తున్న నిర్బంధ చర్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.రామ్మోహన్, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సాలి రాజశేఖర్, గిరిజన సంఘం నాయకులు కారం దారయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ డాంగే తదితరులు మాట్లాడారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో 1160 ఎకరాలు భూ సేకరణ చేస్తున్నట్లు అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రకటించారని అక్కడ ప్రజలు ఏమాత్రం ఈ భూ సేకరణను అంగీకరించడం లేదన్నారు. ప్రజల అంగీకారం లేకుండా సర్వే



ప్రక్రియ ప్రారంభించడం తగదన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అక్కడ ప్రజలు వ్యతిరేకించారని, అప్పటి ప్రభుత్వం ఈ డిపో ఏర్పాటును విరమించుకుందని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామసభ ఏర్పాటు చేయుగా ఎంపీ,ఎమ్మెల్యేల సమక్షంలో ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించారని, గ్రామసభ తీర్మానం చేసిందని చెప్పారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు మాట తప్పడం తగదన్నారు. ఉద్యోగాలు వస్తాయని, అభివృద్ధి జరుగుతుందని చెప్పడం వట్టి బూటకమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేస్తానన్నప్పుడు వ్యతిరేకించినవారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధికి ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే మంచి పంటలు పండే భూములను, గ్రామాల గిరిజన,గిరిజన ప్రజల జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ఆయుధం డిపో ఏర్పాటు చేయడం అభ్యంతరకరమన్నారు. పంటలు సాగులో లేని భూముల్లో లేదా సమీప అటవీ భూముల్లో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గిరిజనులు, ప్రజల ఆమోదం లేకుండా నేవీ డిపో ఏర్పాటును అంగీకరించమని నేవీ అధికారులే ప్రకటించారని చెప్పారు. ప్రతిపాదిత వంకావారిగూడెంలో కాకుండా గిరిజనులకు, ప్రజలకు, రైతులకు ఇబ్బంది లేని వేరే ప్రాంతంలో ఆయుధ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవహరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## శరన్నవరాత్రి సందర్భంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ దుర్గాదేవి, సరస్వతి దేవి హెూమాలు



**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం ఉదయం ఏడు గంటలకు బిందెసేవ ఉదయం 9 గంటలకు లక్ష కుంకుమార్చన ఉదయం 10 గంటలకు శ్రీదుర్గదేవి మరియు శ్రీసరస్వతీ దేవి ల హెూమాలు మధ్యాహ్నం 12-30 ని"లకు మహా మంగళ హారతి, సాయంత్రం శ్రీసరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం 6:30నీ" నుండి 8 గం" వరకు శ్రీనృత్య కళానిలయం అనంతపురం వారిచే నృత్యప్రదర్శనలు, శిక్షకులు గుంటూరు సంధ్యా మూర్తి,రాత్రి 8:15 నిమిషాలకు మహా మంగళహారతి ఊంజల సేవ,అశ్వవాహన సేవ అనంత రం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ



ప్రజా జ్యోతి దేవనకొండ దేవనకొండ మండలం కప్పట్రాళ్ళ గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డు పంపిణీ చేస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలందరికీ ఏదో ఒక రూపంలో ఆర్థిక చేయూత అందివ్వాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి నిరుపేద బాగుపడాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు మరింతగా సంక్షేమ పథకాలను అందించుటకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ముందురోజే సమాచారం ఆప్యాయతతో లబ్ధిదారుల ఇంటికే పింఛన్లు

**ప్రతి నెల 1వ తేదీనే వంద శాతం పంపిణీకి చేయాలి**

**లబ్ధిదారులను ఇంటివద్ద పలకరిస్తూ పింఛన్లు అందించాలి**

**రేషన్ పంపిణీ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలి**

**గత నెలలో పింఛన్ పొందని వారిని గుర్తించాలని కలెక్టర్ ఆదేశం**




**బాపట్ల సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్న సమావేశంలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పింఛన్లు, నిత్యావసర వస్తువులు ఆలస్యం లేకుండా ప్రతి నెల 1వ తేదీన వంద శాతం పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. ముందురోజే లబ్ధిదారులకు సమాచారం అందించడంతో పాటు, ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పింఛన్లు అందించాలని సూచించారు. అలాగే ప్రతి నెల 28న ఉదయం 10.30 గంటలకు పింఛన్లు, పౌర సరఫరా పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ షాపుల ద్వారా బియ్యం, ఇతర వస్తువులు ముందుగానే అందేలా డి.ఎస్.ఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు కొనసాగుతాయని చెప్పారు. మండల స్థాయిలో పి.జి.ఆర్.ఎస్ సమావేశాలకు తహసీల్దార్, ఎం.పి.డీ.ఓలతో పాటు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను అధికారులు శ్రద్ధగా అమలు చేయాలని కలెక్టర్ కఠినంగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఓ మల్లిఖార్జున రావు, డిఆర్డీఏ ఇంచార్జి పి.డి. లవన్న, స్త్రీశిశు సంక్షేమ శాఖ పి.డి. రాధమాదవి, డి.ఎఫ్.ఓ. రవిశంకర్, డి.పి.ఓ. ప్రభాకర్ రావు, డి.ఇ.ఓ పురుషోత్తం, డ్వామా పి.డి విజయలక్ష్మి, డి.ఎంహెచ్.ఓ డాక్టర్ విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఎం.పీ.పీ శెట్టి నీలవేణి పై సొంత పార్టీ నాయకులే కుట్రలు.

**అవిశ్వాస తీర్మానంపెట్టేందుకు ప్రయత్నాలు.**

**అంతగిరి మండలం. సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండలవైయస్సార్ పార్టీ లోరాజకీయ రగడ మొదలైంది సొంత వైయస్సార్ పార్టీ నాయకులే కుట్రలు పన్ని వైయస్సార్ పార్టీకి చెందిన అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ ఎం.పీ.పీనీ అవిశ్వాసం తీర్మానం పెట్టి గద్దె దించేందుకు కొందరు నాయకులుసన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గా ఉన్నశెట్టి నీలవేణి అనంతగిరి ఎం.పి.టీ.సీగా వైయస్సార్ పార్టీ నుండి పోటీ చేసిగెలుపొంది పూర్తి మెజార్టీతో అధ్యక్షురాలుగా ఎన్నికై పరిపాలనపరంగా అటు అధికారులు ఇటు పార్టీ ఎం.పీటీ.సీ.లు ప్రజలతో మమేకమై ప్రజలతో కలిసిమెలిసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాలుగు సంవత్సరాలు అద్భుతమైన పాలన అందించారనేసమాచారం ఉంది. అయితే ఈ మధ్యకాలంలో సొంత పార్టీ నాయకులే కుట్రలు పని శెట్టి నీలవేణిని ఎలాగైనా గద్దెదింపాలనే ఉద్దేశంతో కొంతమంది పార్టీ ఎం.పీటీ.సీలు కుమ్మక్కై అవిశ్వాస తీర్మానానికి చర్యలు చేపట్టాలని కోరుతూ అల్లూరి సీతారామరాజుజిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సొంత పార్టీ నాయకులే ఈ విధంగా ప్రవర్తించడం తెలుసుకున్నఅరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగమత్స్యలింగం ఎం.పీ.టీ.సీలతీరుపై ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటే తగినలోపాలుపాలనపరమైన ఇబ్బందులు తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ తగిన చర్యలకు సిఫార్సుచేస్తూ సదరుఎం.పీ.టీ.సీలకు నోటీసులు పంపించి నోటీసుల ద్వారా వివరణ కోరి అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఇది తీర్మానం యొక్క ముఖ్య ఉద్దేశం అయితే ఇప్పటికే కొంతమంది ఎం.పీ.టీ.సీ సభ్యులు ఒక అజ్ఞాతి వ్యక్తి ఆధీనంలో ఉన్నట్లు సమాచారం ఆ అజ్ఞాతవ్యక్తి ఎవరో వ్యక్తి యొక్క వివరాలు బయటకు రావాల్సి ఉంది. ఏదేమైనాప్పటికీ వైయస్సార్ పార్టీ ఎం.పీ.టీ.సీలు ఆ అజ్ఞాత వ్యక్తికి సహకరిస్తున్నట్లు సమాచారం ఒకవేళ అవిశ్వాస తీర్మానం జరిగితే ఎం.పీ.పీ బలనిరూపణ చేసుకోవాల్సి ఉంటుంది. ఎం.పీ.పీ పదవీకాలం ఒక సంవత్సరం మాత్రమే ఉంది. ఏదేమైనా పార్టీ పరువు బజారుపాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఎమ్మెల్యే తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం పూర్తివాస్తవాలు తెలియవలసి ఉంది.

# తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.

**విజయవాడ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :** విజయవాడలోని తుమ్మల్లిపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల సందర్భంగా, అమరావతి బోటింగ్ క్లబ్ ఆంధ్రప్రదేశ్‌లోని జల క్రీడలలో ఉత్తమ ఇన్‌బౌండ్ అడ్వెంచర్ టూర్ ఆపరేటర్‌గా అవార్డును గెలుచుకుంది. వార్షిక ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఈ అవార్డును నామినేట్ చేసింది. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మరియు ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏపీటీడీసీ చైర్మన్ ఎన్ బాలాజీ, పర్యాటక ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ ఎండీ ఏపీటీడీసీ ఆమ్రపాలి సమక్షంలో ఏబీసీ ది అమరావతి బోటింగ్ క్లబ్ సీఈఓ డాక్టర్ తరుణ్ కాకానికి ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించినందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తన సంస్థ గత 8 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తోందని, 2019లో ఒడిశాకు, తరువాత 2024లో తెలంగాణ రాష్ట్రానికి తన కార్యకలాపాలను విస్తరించిందని ఆయన అన్నారు. జల క్రీడల కార్యకలాపాలలో ఉత్తమ భద్రతా ప్రమాణాలను పాటించినందుకు ఏబీసీ కి 9001:2015 సర్టిఫికేట్ కూడా లభించిందని మరియు 2022లో ఇండియా టూరిజం అడ్వెంచర్ టూర్ ఆపరేటర్‌గా




గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ఏ బి సి రెస్క్యూ బోట్లను అందించింది మరియు అగ్నిమాపక మరియు రెస్క్యూ విభాగాలకు శిక్షణలను నిర్వహించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత రంగంలో, ఏ బి సి వరదల సమయంలో రెస్క్యూ ప్రయోజనం కోసం తన పడవలను అందించింది, బుడమేరు వరదల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించింది మరియు 4 దత్తత కార్యక్రమంలో భాగంగా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకుంది. ఏపీ లో పర్యాటక రంగంలో కొత్త పెట్టుబడి కోసం వారు ఎం ఓ యు పై సంతకం చేశారు.

# మైనర్ల డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం





### మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రుల దే బాధ్యత

### తల్లిదండ్రులకు మైనర్లు కౌన్సెలింగ్ ఇస్తూన అర్బన్ సీఐ వేంకటా చలపతి

**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** జిల్లా ఎస్పీ దీరజ్ ఐపిఎస్ ఆదేశాలు మేరకు రాయచోటి పట్టణంలో ప్రతి రోజు మైనర్లు డ్రైవింగ్ తో పాటు ర్యాస్ డ్రైవింగ్ చేసే వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు అర్బన్ సీఐ వేంకటా చలపతి.పోలిసు స్టేషన్ నందు మైనర్లు డ్రైవింగ్ చేసిన వారికి వారు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు అర్బన్ సీఐ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు లోపు పిల్లలకు వాహనాలు డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు.మైనర్లు డ్రైవింగ్ పట్ల అవగాహన ఉండదని ,వారి వల్ల ఎదుటి వారితో పాటు డ్రైవింగ్ చేసే వారికి కూడా ప్రమాదాల బరినా పడే అవకాశం ఉంటుందని వివరించారు.పోలిసు నిబంధనల ప్రకారం జరిమానాలు విధించినట్లు వారు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

### మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు



**రాజంపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్దమని మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి అశోక్ బాబు అన్నారు. సోమవారం రాజంపేటకు విచ్చేసిన ఆయనకు రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు దళిత నాయకులు స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగం సంజీవ్ ఆధ్వర్యంలో అశోక్ బాబును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలు అన్ని విధాలుగా నష్టపోతారన్నారు. కొందరి మాయమాటల మోజులో పడి కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ చేయడం అన్యాయం అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేందు కోసమే ఈ యాత్ర చేపట్టామన్నారు. ఈ యాత్ర బంగ్లా నుండి పాత బస్టాండ్ కూడలి వరకు సాగింది.మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులులింగం సంజీవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు అనూహ్య స్పందన లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మ యల్లయ్య, మల్లికార్జున, సుబ్బారామయ్య, ఆర్ముగం విశ్వనాథ్, జయరాం, మురళి, చిరంజీవి, కాకి చంద్ర, శాంత్తయ్య, గోశాలదేవి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలోని వై విశ్వేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్కును ఆవిష్కరించ డం జరిగినది



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** న పిఎసి మెంబర్ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలను ఆదుకునేందుకే డిజిటల్ బుక్కును ప్రవేశపెట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి . కావున పార్టీ కార్యకర్తలు వాళ్లకు జరిగిన నష్టాన్ని కష్టాన్ని ఈ బుక్కు ద్వారా పార్టీకి లో మీ సమస్యను అప్లోడ్ చేసి తెలియజేయాలని విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు . ఈ కార్యక్రమంలో సీపీ వీరన్న,5 మండలాల సోషియల్ మీడియా కన్వీనర్ లు, యువజన విభాగం కన్వీనర్ లు, ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద మధ్య తరగతి వాళ్లకు దసరా సూపర్ గిఫ్ట్ జిఎస్టి తగ్గింపు



### ప్రజల మేలుకోసమే కూటమి ప్రభుత్వం

**రాజంపేట సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ప్రతి కుటుంబానికి నెలకు 6000 నుండి 15 వేల వరకు ఆదా నిత్యావసర ధరలతో పాటు ఎలక్ట్రిక్ మరియు వాహనాలు మరెన్నో వస్తువులపై ధరల తగ్గింపు వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబం పై బాదుడే బాదుడు మంచి నాయకున్ని ఆదరిద్దాం కూటమి ప్రభుత్వానికి అండగా నిలుద్దాంవైసీపీ ప్రభుత్వంలో వేల ఎకరాలు కొట్టేసిన వైసిపి నాయకులు నిరుపేదలంట.వైసీపీ ప్రభుత్వంలో మీరు రాజంపేట ను అభివృద్ధి చేశారాలూటీచేశారారాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు.రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండలం సానిపాయి గ్రామపంచాయతీ.

## ఆనంద ఆశ్రమంలో ఘనంగా దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు

### – సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు

### – చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) సమీపంలో ఉన్న ఆనంద ఆశ్రమంలో దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 8 వ రోజు అమ్మవారు భక్తులకు సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సుమారు 200 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు ఆ సరస్వతీ మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. ఆలయ ప్రధాన ఎన్ బాల సుబ్రమణ్య శర్మ వేద మంత్రోర్చనలతో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు.అనంతరం చిన్నారులకు పుస్తకాలు , పెన్నులు అందజేశారు.

## దల్లవలసలో స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పొందూరు మండలం దల్లవలస గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు బి సులోచన , జి జ్యోత్స్న , పైడి సతీష్ , బి మౌనిక ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ . ఎన్.ఎం లు తులసి కుమారి , సుజాత , సుజాత , పార్వతి , సూపర్ వైజరీ స్టాఫ్ సి హెచ్. ఓ వాణి కుమారి , హెచ్.వి తేమో తీస్ ,పి.హెచ్. ఎన్ సూర్య కుమారి ,ఆయుష్ సిబ్బంది , హెల్త్ అసిస్టెంట్లు రమణ , రాజారావు , ఆశావర్కర్లు మాలతి , ఆశ ,జ్యోతి సుశీల ,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బాపట్లలో వీధి విక్రయదారులకు భారీ రుణాల పంపిణీ




రూ,7.77 కోట్ల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో పి.యం. స్వానిధి 2.0 లో భాగంగా వీధి విక్రయదారుల లోక్ కళ్యాణ్ మేళా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 50 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.7,27,00,000 ఏడు కోట్లు 27 లక్షలు మరియు 100 మంది వీధి విక్రయదారులకు పి.యం. స్వానిధి పథకం క్రింద రూ.50 లక్షల రుణాలను అందజేశారు.ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ,ప్రభుత్వం వీధి విక్రయదారుల జీవనోపాధిని బలోపేతం చేసేందుకు పి.యం. స్వానిధి పథకాన్ని అమలు చేస్తోంది.బాపట్ల పట్టణంలో ఎవరూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా సహాయం అందించటం మాకున్న కర్తవ్యంగా భావిస్తున్నామని చెప్పారు .స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందితేనే గ్రామీణ,పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, సిఎమ్‌వై నర్ర సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రెయ, బ్యాంక్ మేనేజర్లు, మెప్మా ఆర్పీలు, డ్వాక్రా సంఘం మహిళలు, వీధి విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన






**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం పిల్లల వలస గ్రామంలో సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ అనూష రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిలాన సూర్యారావు , ఫార్మాసిస్ట్ కె సీతారాం , స్టాఫ్ నర్స్ ఎస్ శైలజ , పి.ఆర్.ఓ ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో మెయిన్ రోడ్ లో వెడల్పు పెంచాలని మున్సిపల్ కమిషనర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి



**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆదేశాలతో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు తగరం.రామాంజనేయులు ఆధ్వర్యంలో గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలోని మెయిన్ రోడ్డు వెడల్పు పెంచాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు.తగరం రామాంజనేయులు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో సుమారుగా రెండు లక్షల జనాభా కలదు ఎపుడో బ్రిటిష్ కాలంలో వెడల్పు వున్న రోడ్డును ఇప్పటికి కొనసాగించడం వలన ప్రజా జీవనం ట్రాఫిక్ అస్తవస్త్యంగా వుంది.తీవ్రమైన ట్రాఫిక్ సమస్య వుండడం వలన ప్రజలు రోడ్డుపై నడవడానికి ఇబ్బందికరంగా వుంది. గుంతకల్లు పట్టణంలో వాహ నాలను పార్కింగ్ స్థలం లేక పోవడం వలన రోడ్డు ప్రక్కన పార్కింగ్ చేయడం గంటల కొద్ది ప్రజాజీవనానికి ఇబ్బం దిగా వుంది.గుంతకల్లు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి కోడిగుడ్ల బ్రిడ్జి వరుకు రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు మేలుచేయవలసిం దిగా కొరడమైనది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.లక్ష్మి నారాయణ యాదవ్,కేకేసి. జిల్లా ఉపాధ్యక్షుడు మహ బూబ్ బాషా,పట్టణ ఉపాధ్యక్షుడు బి.పుల్లన్న, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు దాసరి రవికుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఎం.సువర్ణ, పట్టణమహిళా అధ్యక్షురాలు దీప్తి,నాయకులు తాయిదాసు, కుమార్,కమాన్,తిమ్మారెడ్డి, లాలెప్ప తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంతమంది విలేకరుల దసరాదందాతో బంబెలెత్తిపోతున్న అధికారులు.వ్యాపారులు.

**అనంతగిరి మండలం సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** ప్రముఖ భూభూవ్యాపారాలు.అధికారులు కాంట్రాక్టర్లను టార్గెట్ గా చేసుకుని దసరా పండగ పేరుతో ప్రముఖపత్రికల పేర్లు చెప్పుకొని కొంతమంది విలేకరులు భారీ మొత్తంలో దసరా చందాల వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వనీయ సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న కొందరు విలేకరులు గౌరవప్రదమైన వృత్తిని మరిచి పండగ పేరుతో భూ వ్యాపారులు. అధికారులు. వసతి గృహ వార్డులను కలిసి దసరా చందాలు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ వసూలు చేస్తున్నట్లు సమాచారం ఎవరు విలేకరులో ఎవరు కాదో తెలియని పరిస్థితి మండలంలో ఏర్పడిందని అధికారులు. వ్యాపారులు తలలు బాదుకుంటున్నారు.అంతేకాకుండా పి.డి.ఎఫ్ పేపర్లో పనిచేస్తున్నవారు విలేకరులే కాదని అసలైన విలేకరులు మేమేనని కొన్ని పత్రికల్లో పని చేస్తున్న విలేకరులు అధికారులు. వ్యాపారుల వద్ద ప్రస్తావిస్తున్నట్లు సమాచారం విషయం తెలుసుకున్న కొందరు విలేకరులు సిగ్గుతో ఆవేదన చెందుతున్నారు సమాజం కోసం సమాజ శ్రేయస్ కోసం విలేకరులు పనిచేయాలని తప్ప తప్పుడు మార్గంలో వెళ్లడం విలేకరులకు శ్రేయసం కాదని దందాలకుపాల్పడుతున్నా రోగుర్తించి సంబంధిత యాజమాన్యానికి తెలియపరచడం జరుగుతుందని సీనియర్లుచెప్తున్నారు.

# వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... సేవా కార్యక్రమం






**జి.కొండూరు:(సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... సేవా కార్యక్రమం లో భాగంగా సోమవారం ఆకలితో ఉన్న చిన్నారులకు, నిరుపేదలకు, అనాధలకు, యాచకులకు, వృద్దులకు, దివ్యాంగులుకు,స్వచ్ఛంద రక్తదాతలకు, మూగజీవాలకు అందరికి,సేవా కార్యక్రమం నిర్వహించబడునని, వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు. సోమవారం మన వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ అందరికోసం ఆపన్నహస్తం ఆధ్వర్యంలో వైస్సార్ కాలనీ నందు పేద పిల్లలకు రాత పుస్తకాలు, పరీక్ష అట్టలు, ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు పెన్సిల్స్ రబ్బరు లు బిస్కెట్ ప్యాకెట్లు కంపెనీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నే వారు మాట్లాడతూ...200/- చిన్న పుస్తకాలు దాత నవజ్యోతి బైండింగ్ వర్క్స్ పులిపాటి వారి వీధి, విజయవాడ అధినేత విజయ్ కుమార్ అందచేయడం జరిగిందని, అలాగే,లాంగ్ నోట్ బుక్స్ స్మాల్ బుక్స్ అన్ని పుస్తకాలు పెన్సిల్స్ పెన్నులు షాక్మార్ రబ్బర్లు దాత శ్రీ లక్ష్మీదేవి బుక్ స్టాల్ అధినేత సుధీర్,సురేష్ లు అందచేశారు.బిస్కెట్ ప్యాకెట్ చిరంజీవి నిక్షిత్ మహేష్,మా బాబు ఈ రోజు అక్షరాభ్యాసం సందర్భంగా బాబు తల్లి విజయలక్ష్మి అందజేయడం జరిగిందని,వైయస్సార్ కాలనీలో మూడు ట్యూషన్ సెంటర్ పిల్లలు 90 మంది పిల్లలకే ఈరోజు ఫ్యాట్స్ ,బుక్స్, పెన్నులు, ఎరేజర్, పెన్సిల్స్, స్నాక్స్, 90 మంది పిల్లలకి ఈ రోజు వైయస్సార్ కాలనీలో అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ మానికొండ జోన్స్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధి టీ.ఎల్ రాజు, సతీష్ కుమార్, షేక్ సద్దాం, టీచర్స్ జ్యోతి, సునీత, వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్తం శెట్టి దుర్గ కిషోర్, ట్రస్ట్ సెక్రటరీ ఏం.విజయలక్ష్మి,నా జీవిత భాగస్వామి విజయలక్ష్మి,పిల్లలు నిశ్వత్ సాయి మహేష్, నిక్షిత్ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలపై నేటి నుంచి నేను ఏంటో చూపిస్తా :





**మాజీమంత్రి శ్రీరంగనాథరాజు**

**కూటమి ప్రభుత్వం 16 నెలల్లో ఏ మేలు లేదు.. రూ. 2 లక్షల కోట్లు అప్పులు దాటిపోయాయి**

**సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం**

**పోడూరు (ఆంధ్రప్రభ) సెప్టెంబర్ – 29 :** రెడ్ బుక్ అంటే కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య అని డిజిటల్ బుక్ అంటే అన్ని వర్గాల ప్రజలకు జగనన్న అభయం, వైసిపి శ్రీరామరక్ష అని, ఆచంట నియోజకవర్గంలో నేటి నుంచే కార్యకర్తలకు నేను అండగా ఉంటానని, దాడులు కక్ష సాధింపులు జరిగితే నేనేంటో చూపిస్తాను అని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు.పోడూరు మండలం తూర్పుపాలెం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ని పార్టీ నేతలతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతున్న ప్రజలకు ఈ మేలు జరగలేదని, రూ.2 లక్షల కోట్లు అప్పులు దాటిపోయాయని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని, ఎన్నికల హామీలను గాలికి వదిలేసిందని, ప్రశ్నిస్తే రెడ్ బుక్ పేరుతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఉన్నత న్యాయస్థానం మొట్టికాయలు వేస్తున్నా ఇష్టారాజ్యంగా అక్రమ అరెస్టులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కోటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు.ఎస్సీ,,. ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అని చెప్పి కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా పాత పెన్షన్ లో కోత విధించడం దుశ్చర్య అన్నారు.ప్రభుత్వం రాగానే ప్రతి ఆడబిడ్డ నిధిగా మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పి పథకం అమలు చేయాలంటే రాష్ట్రం అమ్మాలనడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడికి సెంటు స్థలం కానీ ఇల్లు ఇల్లు నిర్మించుకునేవారికి రూపాయి సాయం చేసింది లేదన్నారు.ఐ వి ఆర్ ఎస్ 040 49171718 డయల్ చేసి నమోదు చేసుకోవాలని రాష్ట్రంలో క్యూఆర్ కోడ్ 2029లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు చేస్తారు కానీ ఆచంట నియోజకవర్గంలో నేటి నుండే కార్యకర్తలకు అండగా ఉండి తానేంటో చూపిస్తానని వైసీపీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలో ఇసుక విషయంలో అవకతవకలు లేవన్నారు.గుమ్ములూరు, ఆచంట వేమవరం నక్కల కాలువ మట్టి రాష్ట్రమంత్రి లేఔట్లకు పూచుకున్నా వైనం ప్రజలంతా కూడా గమనిస్తున్నారని విమర్శించారు. తెలియజేశారుమార్టేరు సెంటర్లో నిర్మించినటువంటి బస్సు షెడ్డు తాను తీర్మానం చేసి నిర్మిస్తే అధికార పార్టీ కూటమి ప్రభుత్వం పెద్దల ఫోటోలు వేసుకొని గొప్పలు చేసుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు మార్టేరు గ్రామంలో నిర్మించిన శుభ కాంప్లెక్స్ ఎంతో సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి మండల పార్టీ కన్వీనర్ల,గూడూరి దేవేంద్రుడు, జక్కంచెట్టి చంటి, పిల్లి నాగన్న సర్పంచులు సుంకర సీతారాం, బుర్ర రవి, చిటిగుళ్ల పూర్ణిమ, కర్రీ వేణుబాబు, కోట వెంకటేశ్వరరావు, ముత్యాలు నాగేశ్వరరావు, పెచ్చేటి సత్యనారాయణ, పోతుమూడి రామచంద్రరావు, గుబ్బల వీర బ్రహ్మం, గుడాల చంటి, పడాల అబ్బు దంపన బోయిన బాబురావు,అంబటి సుధాకర్ ఇది ప్రవీణ్బు, దిండి వెంకటేశ్వర్లు చిటికెన బాబి,మేడపాటి చంద్రమౌళీశ్వర రెడ్డి, కొవ్వూరివేణు మాధవ్చిం, తపల్లి, గురుప్రసాద్దొం, గ దుర్గాప్రసాద్బు,దివేల శ్రీను ,శ్రీనివాసరావు, కుడుపూడి సుబ్రహ్మణ్యం, కుసుమేరాంబాబు, మేడిచర్ల పండు, మట్ట ఆనందకుమార్, పెనుమత్స విశ్వనాథరాజు, బోసుపాముల శ్రీను, కందికట్ల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.


# సరస్వతి దేవిగా అమ్మవారు

**అధిక సంఖ్యలో సామూహిక పూజలు నిర్వహించిన మహిళ భక్తులు**

**అత్యంత ఘనంగా 13వ దేవీ నవరాత్రి మహోత్సవాలు**

**పోడూరు శ్రీ కనకదుర్గ యూత్ కమిటీ ఆధ్వర్యంలో..**

**పెద్దలు గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా పూజలు**








ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, సెప్టెంబర్ – **29 :** పోడూరు శ్రీ కనకదుర్గ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పాత గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద 13వ శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం మండపం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారిని సరస్వతీ దేవి అలంకరణలో కన్నులవిందుగా తీర్చిదిద్దారు. మండపం ముందు ఏర్పాటుచేసిన కొలను తామరాకులు, తామర పువ్వులతో ఆకర్షణీంగా తీర్చిదిద్దారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు తమ చిన్నారులతో సరస్వతీ దేవి అమ్మవారికి సామూహిక పూజలు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రి మహోత్సవాలకు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు సహకారంతో అత్యంత వైభవోపేతంగా ప్రత్యేక పూజలు, విద్యుత్ అలంకరణ చేశారు. శ్రీ కనకదుర్గ యూత్ కమిటీ ప్రెసిడెంట్ బొంతు ఆంజనేయులు వైస్ ప్రెసిడెంట్ కెల్లా దుర్గా ప్రసాద్, కార్యదర్శులు కౌరు రామసత్యనారాయణ, బండి శ్రీనివాస్, కర్రిమోజ్జు హేమంత్ కుమార్, తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## విద్యుత్ షాక్ కొట్టి చనిపోయిన సంజయ్ బాగ్ది కుటుంబాన్ని ఆదుకోవాలి

**సంఘటనపై సమగ్ర విచారణ జరిపి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన యువకుడు సంజయ్ బాగ్ది పూర్వబర్ధమాన్ జిల్లా ,రామగోపాల్ పూర్ నుంచి వలస వచ్చి విద్యుత్ శాఖలో లక్కిరెడ్డి పల్లి లైన్ మేన్ వద్ద సహాయక పనులు చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి దురదృష్టవశాత్తు మృతి చెందాడని, మృతి చెందిన యువకుడు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, జరిగిన సంఘటన పై సమగ్ర విచారణ జరిపి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు పొట్ట కూటి కోసం పశ్చిమ బెంగాల్ నుండి రాష్ట్ర విద్యుత్తు సంస్థలో పని చేయడానికి వచ్చిన కార్మికుడు స్థానిక విద్యుత్తు అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదానికి కారణమైన విద్యుత్తు అధికారులపై ప్రభుత్వం శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టడం లేదు. కనీసం వారి పేర్లు నమోదు చేయడం వంటి ప్రాథమిక పనులను కూడా కార్మికశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా వారితో పనిచేయించుకునే సంస్థలు, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో మెరుగైన వైద్యం చేయించడం గానీ, ప్రమాదంలో చనిపోయిన సందర్భంలో నష్టపరిహారం ఇవ్వడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని చనిపోయిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదానికి కారణమైన విద్యుత్తుశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## సానిపాయి గ్రామం అరుంధతి వాడ నూతన దేవాలయం లో సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి

సీతారాముల స్వాములవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు

చమర్తిని ఘనంగా సన్మానించిన అరుంధతివాడ గ్రామస్తులు

చమర్తికి హారతులు పట్టిన మహిళలు



**రాజంపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాజంపేట నియోజకవర్గంలోప్రతి మండలం ప్రతి గ్రామాన్ని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తా4 పథకంతో పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దుదాం కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలను పింఛన్లు, మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పలు పథకాలను పేదలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చెప్పినట్లే ఆరు పథకాలను అమలు చేశారుప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపిన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు.రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండలం సానిపాయి గ్రామపంచాయతీ

## వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది మెగా డిఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ మరియు ఎస్జీటీలుగా నియామక పత్రాలు పొందిన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ నియామకంలో అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది మెగా డిఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ మరియు ఎస్జీటీలుగా నియామక పత్రాలు పొందిన వారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా నియామకం అవ్వడం వారు చేసిన కష్టానికి ఫలితం అని అంతేకాకుండా ఒక బాధ్యత అని విద్యార్థిని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని వారికి సూచించారు. స్కూల్ అసిస్టెంట్ గా నియామకమైన సజ్జద్ మహమ్మద్, ఎస్ జి టి గా నియామకమైన శివాజీ లకు మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లుగా మరియు ఆరుగురు ఎస్జీటీలుగా నియామకం అయ్యారని పేర్కొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జరుగుతున్న దసరా నవరాత్రులు

**శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న శ్రీ ఉమాదేవి అమ్మవారు**

**కుంకుమార్చన పూజలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళ భక్తులు**



**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీ శివానంది సర్కిల్ నందు వెలిసిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం నందు దసరా నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.సోమవారం ఉదయం నుండి అమ్మవారికి ప్రధాన అర్చకులు నటరాజ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని శ్రీ సరస్వతి అలంకరాంగ గావించి భక్తులకు దర్శనం కల్పించారు.అనంతరం ఆలయంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పూజలో పాల్గొనేందుకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం శ్రీ సరస్వతి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం మడితాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా అమ్మవారి ప్రసాదాన్ని ఆలయ పర్యవేక్షకులు,ప్రతిభా జూనియర్ కలశాల కరస్పాండెంట్,రాయచోటి మానవత సంస్థ చైర్మన్ ఆరమాటి శివగంగి రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల విద్యలకు ఆధారం చదువుల తల్లిగా సరస్వతి పూజింపబడుతుందని, సృష్టి కారకుడైన బ్రహ్మ సంకల్పశక్తి సరస్వతి అని అన్నారు.

## బాపట్లలో పీజీఆర్ఎస్ ప్రజా సమస్యలపై ఎస్పీ ఉమామహేశ్వర్ హామీ






**బాపట్ల సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతనిధి)** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, పీజీఆర్ఎస్, కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 56 మంది అర్జీదారులు తమ సమస్యలను వినిపించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, ప్రజల ఫిర్యాదులను ప్రథమ ప్రాధాన్యతతో చట్టపరంగా నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు తదితర అంశాలపై వచ్చిన అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీశ్ నాయక్ తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల తరువాత కూడా అసాంఘిక కార్యక్రమాలు ఆగలేదంటే ఇది ప్రభుత్వం వైఫల్యం కాదా

ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్ జ్ఇర్ఫాన్ భాష ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎమ్మెల్యే చర్యలపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం ప్రజలకు అసహనాన్ని కలిగించిందని ఆయన అన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే ప్రధానంగా ఎరువు, పోలీసుల వ్యవహారాలపై మాత్రమే స్పందిస్తున్నారని, ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 16 నెలలుపూర్తవుతున్నప్పటికీ పరిస్థితులు మారలేదని ప్రజలు విమర్శిస్తున్నారని ఇర్ఫాన్ భాష తెలిపారు.అసెంబ్లీలో అమూల్యమైన సమయాన్ని ప్రొద్దుటూరు సమస్యల మీద అభివృద్ధి మీద మాట్లాడకుండా డిఎస్పీ గురించి మాట్లాడారని, పోలీసుల గురించి అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం లేదు, అంత కంటే ప్రధానంగా ప్రొద్దుటూరు అభివృద్ధి గురించి మాట్లాడాలి, పోలీసులపై ఏవన్నా పిర్యాదులు ఉంటే నేరుగా హోమ్ మినిస్టర్ ని కలిసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలను వినడం, ప్రభుత్వాన్ని నిలదీసి అభివృద్ధికార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం ముఖ్యమని ఆయన డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరులోని నీటిపైపు లైన్ శిథిలావస్థకు చేరి, నీరు కలుషితం అవుతున్న సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ కౌన్సిలర్లు ఇప్పుడు టీడీపీలో ఉన్నా, వారు అసాంఘిక కార్యకలాపాలను ఆపారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రొద్దుటూరులో అనేక సమస్యలున్నాయని, అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఎమ్మెల్యే వినియోగించు కోవాలని తెలిపారు. ఒక చిత్తశుద్ధి కలిగిననాయకుడు ప్రస్తుతం ఎమ్మెల్యే గా వుండి వుంటే కూరగాయల మార్కెట్ నిధుల కోసం ప్రస్తావించే వారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై మాట్లాడేవారని స్పష్టం చేసారు. ప్రొద్దుటూరులో అనేక ప్రధాన సమస్యలు ఉన్నాయి. మంచి నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిలిచిపోయిన కూరగాయల మార్కెట్ రామేశ్వరం బ్రిడ్జి వీటి గురించి మాట్లాడకపోవడం బాధాకరం.బెల్టు షాపులతో పల్లెల్లో ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధి పై ఎమ్మెల్యే ప్రణాళిక ఏమిటో ప్రజలకు తెలిపాలన్నారు. 15000 ఇల్లు గత ప్రభుత్వంలో ఆగిపోతే ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు.పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి చుడండి వారి తడాకా చూపిస్తారు. మద్యం విచ్చలవిడిగా అందుబాటులో ఉంది. దీని వల్ల నేరాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. 2 టౌన్ సిఐ సదా శివయ్య అర్ధరాత్రి కూడా విధులునిర్వహిస్తూ, మద్యం బాబులను కట్టడి చేస్తు ప్రజల్లో ప్రశంసలు పొందుతున్నారని ఆయన అభిప్రాయ పడ్డారుబీ పోలీసు వ్యవస్థను ఎమ్మెల్యే గౌరవించాలి. ప్రజలు అలోచించి ధైర్యంగా ప్రశ్నించాలి అప్పుడే మనప్రొద్దటూరును అభివృద్ధి చేసుకోగలుగుతామని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ప్రజలు అభివృద్ధి చేసే నాయకులను గమనించి గెలిపించాలని సూచించారు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అన్నమయ్య పోలీసుల ప్రాధాన్యత

**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

**ఫిర్యాదులపై అలసత్వం లేకుండా చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించాలని, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ**

**రాయచోటి, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు సోమవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఫిర్యాదులు అందిన వెంటనే, వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించి, ప్రజలకు సత్వర న్యాయం అందించాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సావధానంగా ఆలకించారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రధాన ఫిర్యాదులలో కొన్ని1??భార్యాభర్తల మధ్య విభేదాలు, అత్తమామల వేధింపులు, వృద్ధ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం.2??ఆన్‌లైన్ మోసాలు, అధిక వడ్డీలకు సంబంధించిన సమస్యలు, సైబర్ నేరాలు.3??భూమికి సంబంధించిన తగాదాలు, నకిలీ పత్రాల ద్వారా మోసాలు.ప్రతి ఫిర్యాదుదారుడితో ముఖాముఖి మాట్లాడిన ఎస్పీ గారు, సమస్యల మూలాలను తెలుసుకున్నారు .అర్జీదారులు జిల్లా కేంద్రానికి రాలేని వారు, తమ సమీప పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. వీటిని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామన్నారు ప్రజల ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా, సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్‌లో స్వయంగా మాట్లాడి, కీలక సూచనలు చేశారు. " ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించాలి. ప్రజలకు చట్ట పరిధిలో తక్షణమే న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలి. తీసుకున్న చర్యల వివరాలతో కూడిన నివేదికను వెంటనే జిల్లా ప్రధాన



కార్యాలయానికి పంపాలి," అని ఎస్పీ గారు అధికారులకు స్పష్టం చేశారు. ప్రజా సేవలో అన్నమయ్య పోలీసులు నిరంతరం ముందుంటారని, ప్రజలు ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్

**రాయచోటి, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు గాలివీడు మండలం గోరం చెరువు గ్రామానికి చెందిన అన్నయ్య తాను గోకుల్ షెడ్ కట్టించాలని కొంత నగదు ప్రభుత్వం వారు ఇచ్చారని మిగిలిన మొత్తం నగదును తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు .రాయచోటి మండలం చెన్న ముక్క పల్లి గ్రామానికి చెందిన సుకన్య తనకు ఎన్టీఆర్ హౌసింగ్ ఇంటి పథకం కింద స్థలము మంజూరైనది గాని ఇల్లు కట్టుకోవడానికి నగదు అందడం లేదని తనకు ఇల్లు కట్టుకోవడానికి నగదు అందేలా చూడగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.గాలివీడు మండలం నూలివీడు గ్రామానికి చెందిన కాంతమ్మ తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణ కష్టంగా ఉందని తనకు పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు అక్టోబర్ 31 వరకు పెంపు



**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** 2025-26 విద్యా సంవత్సరానికి ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలకు గడువు అక్టోబర్ 31 వరకు పొడిగించబడిందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14 సంవత్సరాల వయస్సు నిండినవారు పదవ తరగతిలో, 10వ తరగతి పూర్తి చేసినవారు ఇంటర్మీడియట్ లో ప్రవేశం పొందవచ్చని చెప్పారు. అడ్మిషన్ వెంటనే బుక్స్ హెూం డెలివరీ అవుతాయి. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్స్ రెగ్యులర్ సర్టిఫికెట్స్ లాగా విలువ కలిగి ఉంటాయన్నారు.

## రాయచోటి లో బైకును ఢీకొన్న కారు వ్యక్తికి తీవ్ర గాయాలు





**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేట సాయి శుభ కళ్యాణమండపం ఎదురుగా సోమవారం ద్విచక్ర వాహనం రోడ్డు దాటుతున్న సమయంలో వి ఆర్ విద్యాసంస్థలకు చెందిన కారు ఢీకొన్నది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు చలపతి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనను దర్యాప్తు చేస్తున్నారు.

## దసరా నవరాత్రుల శోభ రాజంపేట కు గర్వకారణం

చౌడేశ్వరి దేవి,కన్యకాపరమేశ్వరి అమ్మవార్లను దర్శించుకున్న చమర్తి

భక్తి తో ముక్తి నీ ప్రసాదించే అమ్మ వార్ల కటాక్షం అందరి పై ఉండాలి

రాజంపేట టీడీపీ ఇన్చార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** దసరా నవరాత్రుల శోభ రాజంపేట కు కొత్త కళ తీసుకు వచ్చిందని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం రాజంపేట పట్టణంలోని చౌడేశ్వరి దేవి మరియు అమ్మవారి శాలలోని శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తితో కొలిస్తే మొక్కిన ప్రసాదించే అమ్మవార్ల కటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఎంతో గొప్పగా రాజంపేటలో దసరా నవరాత్రులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, అమ్మవార్ల దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు నమ్మకంతో కొలిస్తే మంచి జరుగుతుంది అని, అలాగే భక్తులకు మంచి ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వహణకు అభినందనలు తెలియజేశారు. దేవాలయాల అభివృద్ధికి నిర్వహణకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంటిమిట్ట జడ్పీటిసి మరియు మండల టిడిపి నాయకులు



**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సోమవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండల జడ్పీటిసి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి మరియు మండల టిడిపి ఇన్చార్జి నాయకులు కార్యకర్తలు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవ గజమాలతో ఘనంగా సత్కరించారు... ఈ సందర్భంగా వారు మండలంలోని పలు సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యలకు సంబంధించిన శాశ్వత పరిష్కారాలు చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com